

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

ఆదివారం 7 సెప్టెంబర్ 2025




## రేషన్ కోటాలో.. అందరికీ వాటాలు?



- జిల్లాలో 5,87,001 రేషన్ కార్డులు, 1457 రేషన్ షాపులు
- డీలర్లకు కిలో బియ్యానికి 1రూపాయి కమీషన్
- మహిళా సంఘాలు నడిపే రేషన్ షాపులు 200
- ప్రతి నెల జిల్లాకు 9,250 మెట్రిక్ టన్నులు రేషన్ బియ్యం అవసరం






## ప్రభుత్వ సొత్తుకు భద్రత కరవు..




- ప్రభుత్వ విద్యుత్ పరికరాలు బ్లాక్‌లో విక్రయం
- విద్యుత్ శాఖలో ఇంటి దొంగలను పట్టేదెవరు
- విద్యుత్ పరికరాల విక్రయంలో ఏఈకి వాటా ఎంత?
- చక్రం తిప్పుతున్న అసిస్టెంట్ లైన్‌మెన్
- ఇంటి దొంగల దుశ్చర్యతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి
- లబోదిబోమంటున్న రైతన్నలు
- పట్టించుకోని ఉన్నతాధికారులు

**ఐరాల, (మేజర్‌న్యూస్)** జిల్లా ప్రభుత్వ ఉన్నత విద్యుత్ శాఖ అధికార్లు పర్యవేక్షణ లోపం అవలంభించడం కారణంగా చిత్తూరు జిల్లా ఐరాల మండలం పరిధిలోని మద్దిపట్లపల్లిలో ఉన్న 33/11 కె వి విద్యుత్ సబ్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న కౌశిక్ అనే అసిస్టెంట్ లైన్ మెన్ ప్రభుత్వ సొత్తు విద్యుత్ తీగలు, క్లాంపులు, డిస్కిలు, కండక్టర్ వంటి పరికరాలను మద్దిపట్లపల్లి లో ఒక ప్రవేటు షాపులో నిల్వ ఉంచిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. స్థానికుల కథనం మేరకు ఈసంఘటన కు సంభందించి వివరాలు ఇలా ఉన్నాయి. ఐరాల మండలం మద్దిపట్లపల్లి పల్లిలో ఉన్న 33/11 కె వి ఏపిఎస్‌పిడిసి ఎల్ విద్యుత్ శాఖ సబ్ స్టేషన్ ఉంది. ఆ విద్యుత్ సబ్ స్టేషన్‌లో ఒక ఎఈ, ఒక ఎల్ఐ, లైన్‌మెన్, అసిస్టెంట్ లైన్ మెన్, సబ్ ఇంజనీరు, షిఫ్ట్ ఆపరేటర్‌లు విధులు నిర్వహిస్తుంటారు. విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని సుమారు 10 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. అందులో ఉన్న రైతులు అధికంగా వ్యవసాయ పంటలపై ఆధార పడి జీవనం సాగిస్తున్నారు. వ్యవసాయ రైతులకు అదనపు విద్యుత్ సబ్ ట్రాన్స ఫార్మర్‌లు, అదనపు విద్యుత్ స్థంబాలు, తీగలు, అమర్చడం వంటి పనులు సంభదిత ఏడి అనుమతితో అసిస్టెంట్ ఇంజనీరు సలహాలు సూచనలు మేరకు లైన్ ఇన్ స్పెక్టర్ పర్య వేక్షణలో ప్రతి రోజు జరగడం ఆనవాయితీగా మారింది.

మిగతా 5లో..



జాతీయ మహిళా సాధికారిత కాన్ఫరెన్స్

### ఏర్పాట్లపై సమీక్షా సమావేశం

..వివరాలు 4లో..

శ్రీ తాతయ్య గుంట గంగమ్మ ఆలయ చైర్మన్‌గా

### బాలసుబ్రమణ్యం రెడ్డి..?

- నేతలను ప్రసన్నం చేసుకోవడంలో నిమగ్నమైన ఆశావహులు..
- తమకే అంటూ ధీమా వ్యక్తం చేస్తున్న నాయకులు

2 లో..



8 లో




### క్రెడాయ్ ప్రాపర్టీ ఎక్స్‌పోకు విశేష స్పందన

# అభివృద్ధి నిరోధకులపై చర్యలు తీసుకోవాలి



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతుంటే కొంతమంది అభివృద్ధి నిరోధ కలుగా తయారై కోర్టులను ఆశ్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని గంగాధర నెల్లూరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు గురుసాల కిషన్ చంద అన్నారు. వెదురుకుప్పం మండలం తెట్టుగుంటపల్లి గ్రామంలో ఇటీవల అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా జరుగుతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, స్థానిక శాసనసభ్యులు డాక్టర్ వి ఎం థామస్ సహకారంతో ఎనర్జీఎస్ నిధుల సహాయంతో గ్రామంలో మట్టి రోడ్ల స్థానంలో సిమెంట్ రోడ్లు వేయడం జరిగిందన్నారు. తెలుగు యువత అధ్యక్షులు గురుసాల కిషన్ చంద ఆధ్వర్యంలో గ్రామములో పలు సిసి రోడ్లు నిర్మించడం జరిగిందన్నారు. వీటిని సహించలేని కొంతమంది అభివృద్ధి నిరోధకులు కోర్టులను ఆశ్రయించి, కొత్తగా వేస్తున్న సిసి రోడ్లను తొలగించాలని వ్యాజ్యం దాఖలా చేశారన్నారు ఈ నేపథ్యంలో కోర్టు ఆదేశాల మేరకు శనివారం విచారణలో భాగంగా కోర్టు నియమించిన కమిషనర్ బాలాజీ, జిల్లా సర్వేయర్ మహమ్మద్ భాష, మండల సర్వే భానుమతి, గ్రామ సర్వే గుణశేఖర్ రెడ్డి, వీఆర్ఓ భీమయ్య, పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్ మధుసూదన్ రెడ్డి, గ్రామానికి వచ్చి పరిశీలన చేపట్టినట్లు కిషన్ చంద్ వివరించారు.

## తుర్లపల్లి వీఆర్ఓకు సీనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి



**పెద్దపంజాణి,మేజర్ న్యూస్:** మండలంలోని తుర్లపల్లి గ్రామ రెవెన్యూ అధికారిగా విధులు నిర్వహిస్తున్న సుబ్రహ్మణ్యంఆచారి పదోన్నతి పై పలమనేరు ఆర్డీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా బదిలీ అయ్యారు.

## ప్రత్యేక ఆలంకరణలో వన వేణుగోపాలస్వామి



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మండలంలోని దేవర గుడిపల్లి-ఆడా రెడ్డిపల్లి గ్రామ సమీపంలో వెలసి ఉన్న వన వేణుగోపాల స్వామిని ప్రత్యేకంగా అలంకరించారు. స్వామి వారికి శనివారం. క్షీరాభి షేకంతో పాటు అభిషేక పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. భక్తులు అభిషేక పూజలు చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులు అక్కడే వెలసి ఉన్న శ్రీ ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. కార్యనిర్వాహకులు శివకుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది.



## గురువే ప్రత్యక్ష దైవం

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** గురువే ప్రత్యక్ష దైవమని బృందావన్ సీనియర్ సెకండరీ కళాశాల ప్రిన్సిపాల్ శైలజ కుమారి తెలిపారు. శనివారం ఉదయం పాఠశాల గౌరవ అధ్యక్షులు విజయ భాస్కర్ ,పాఠశాల ప్రిన్సిపాల్ శైలజా కుమారి పాఠశాల డైరెక్టర్ ప్రియ తేజ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని కళాశాల ప్రిన్సిపాల్ శైలజ కుమారి విద్యార్థులు చేత పుష్పగుచ్ఛాలను ఇప్పించి ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రధానంగా కళాశాల అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తున్న ఉత్తమ ఉద్యోగిని సుమతి మేడం ని కళాశాల ప్రిన్సిపల్ ఎన్నిక చేసి అభినందించడం జరిగినది, ఈ కార్యక్రమంలో భాగంగా వార్షిక క్రీడోత్సవం కళాశాల క్రీడా మైదానంలో పూజా కార్యక్రమంతో, కళాశాలపతాక ఆవిష్కరణతో వ్యాయామ ఉపాధ్యాయుల సూచనలతో భరతనాట్యం , యోగాసనాలతో విద్యార్థులచే.కవాత్తు నిర్వహించి ఉపాధ్యాయ దినోత్సవంతో పాటు, వార్షిక క్రీడోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

## కోలాఆనంద్ సన్మానాన్ని జయప్రదం చేయండి



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతాపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమతులైన కోలా ఆనంద్‌కి సన్మానం అభినందన కార్యక్రమం ఆదివారం జరుగుతుందని ఈ కార్యక్రమానికి బిజెపి శ్రేణులు అన్ని వర్గాల ప్రజలు, కుటమ నాయ కులు హాజరై కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కోరారు. శ్రీకాళహస్తి పట్టణం సరస్వతి ఆడిటోరియం మధు లాడ్జి జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, పార్టీలకు అతీతంగా కోలా ఆనంద్ అభిమానులు పాల్గొని జయప్రదం చేయవలసినదిగా కోరారు.

## బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** బాలికలు చట్టాలు పై అవగాహన కలిగి ఉండాలని కార్వేటి నగరం ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని శోభారాణి అన్నారు. శనివారం వెదురుకుప్పం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సంకల్ప కార్యక్రమంలో భాగంగాచట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పిల్లలకు పౌష్టికాహారం, పరిశుభ్రత, మహిళా సంఘాలు, ఫోక్సో చట్టం గురించి వివరించారు కార్యక్రమంలో సూపర్వైజర్ శకుంతల, పచ్చికాపలం ఎమ్మెస్కే హైమావతి, అంగన్వాడీ కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.

# శాస్త్రోక్తంగా పవిత్రోత్సవాలు



**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో జరుగుతున్న పవిత్రోత్సవాల్లో శనివారం ఉదయం యాగ శాలలో విశేష పూజలు, హోర తులు, పూర్ణాహుతి కార్యక్రమాన్ని ఆలయ స్థానాచార్యులు సాయినాథ్ గురుకుల్ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రాకారోత్సవం జరిపారు. యాగ శాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి హోరతులు ఇచ్చారు. కార్యక్రమంలో ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, సూపరింటెండెంట్ నాగభూషణం, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శన్, అభిషేక్ గురుకుల్, సురేష్ గురుకుల్, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బాల్య వివాహాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు... సిడిపిఓ

**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** బాల్య వివాహాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సిడిపిఓ ప్రదీప హెచ్చరించారు. శనివారం నెత్త కుప్పం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో మిషన్ శక్తి సంకల్ప కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయు రాలు తులసి కుమారి ప్రారంభించారు. అనంతరం ఆమె బాలల హక్కుల గురించి వివరించారు. గుడ్ టచ్, కిషోర్ వికాసం, పోషణ కార్యక్రమం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ రేవతి, అంగనవాడి టీచర్లు నీలాదేవి, దేవిక, సరళ, మునెమ్మ తదితరులు పాల్గొన్నారు.



## శనీశ్వర స్వామికి తైలాభిషేకం



**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన శనీశ్వర స్వామికి శనివారం ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు. ఆలయంలోని స్వామివారికి తైలాభిషేకం జరిపారు. విశేష అలంకరణల అనంతరం హారతులు ఇచ్చి పూజలు నిర్వహించారు. భక్తులు విశేష సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు.

## చంద్రగ్రహణం కారణంగా పౌర్ణమి గరుడసేవ రద్దు

**తిరుమల, మేజర్ న్యూస్:** సెప్టెంబర్ 7న చంద్ర గ్రహణం కారణంగా తిరుమలలో ప్రతి నెలా నిర్వహించే పౌర్ణమి గరుడ సేవను టీటీడీ రద్దు చేసింది.అదేవిధంగా ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవలను కూడా రద్దు చేయడం జరిగింది.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**శాంతిపురం, మేజర్ న్యూస్:** స్థానిక మండల పరిధిలోని శ్రీ శ్రీ పరమహంస యోగానంద విద్యాలయంలోలి డా" సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజు సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో మొదలుపెట్టి , ఉపాధ్యాయులకు సాంస్కృతిక పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానంచేశారు అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణలో వచ్చి, ఏకపాత్రాభినయాలు నృత్యాలు నిర్వహించి ఉపాధ్యాయులను ఆనందింప చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యాలయ ప్రిన్సిపల్ ఆజాద్ హుస్సేన్ మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవ గొప్పదనాన్ని తెలుపుతూ,విద్యార్థుల ఎదుగుదలే గురుదక్షిణ గా భావించే ఉపాధ్యాయులకు విద్యార్థులు ప్రతి ఒక్కరు రుణపడి ఉండాలని,తల్లిదండ్రుల తర్వాత విద్యార్థులు ఉపాధ్యాయుల దగ్గర ఎక్కువ సమయం గడుపుతారని ఉపాధ్యాయులు విద్యార్థులను తమ పిల్లలుగా భావించి వారి జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దే గురువులేనని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవిత విశేషాలను గురించి విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు విద్యాలయ సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు.

## గ్రామసేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం




**పెద్దపంజాణి,మేజర్ న్యూస్:** పెద్దపంజాణి మండలం శివాడి గ్రామంలోని గ్రామ సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక శంకర్రాయలపేట గ్రామంలోని మహాత్మ జ్యోతిబాపులే బీసీ బాలికల సంక్షేమ పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జన్మదినం సందర్భంగా శనివారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని 240 మంది విద్యార్థినులకు బాక్సులు, చాక్లెట్స్ పంచిపెట్టి నెబ్యులైజర్, థర్మామీటర్,పల్స్ ఆక్సోమీటర్, బీపీ ఆపరేటర్ వంటి ఆరోగ్య పరికరాలను పాఠశాలకు బహుకరించారు. శంకర్రాయలపేటలో గల ప్రభుత్వ విలేజ్ క్లినిక్ కు కుర్చీలు, ఫ్యాన్లను ఉచితంగా అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సేవా సమితి ప్రెసిడెంట్ వి.రామ మూర్తి, సెక్రటరీ ధనంజయ, ట్రెజరర్ కళ్యాణి, సభ్యురాలు ముని లక్ష్మమ్మ, కమిటీ సభ్యులు, పెద్ద పంజాణి ఎంపీపీ రెడ్డప్ప, ఎంపీడీవో బాలాజీ, డిప్యూటీ ఎంపీడీవో శారదాదేవి , ప్రముఖ సినీ గేయ రచయిత జొన్నవిత్తుల శ్రీ రామ చంద్ర మూర్తి, మానవ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు డి.వి.మునిరత్నం, ప్రిన్సిపాల్ జ్యోత్స్న, పాఠశాల సిబ్బంది, సర్పంచ్ హరినాథ్, శంకర్రాయలపేట సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డ్ ఛైర్మన్ అబ్దుల్ అజీజ్‌ను కలిసిన టీడీపీ నేతలు



**కుప్పం, మేజర్‌న్యూస్:** వక్ఫ్ బోర్డ్ ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ ను టిడిపి కుప్పం నియోజకవర్గ మైనార్టీ విభాగ అధ్యక్షులు, కౌన్సిలర్ జాకీర్ అహ్మద్, మాజీ ఎంపిటిసి ఉమాపతిలు నెల్లూరులో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వక్ఫ్ బోర్డ్ ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ.. వక్ఫ్ బోర్డు ఛైర్మన్‌గా తనకు అవకాశం కల్పించిన సీఎం చంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.సీఎం సహకారంతో వక్ఫ్ బోర్డ్ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు.అల్లా ఆస్తులు కాపాడే అవకాశం రావడం తన అదృష్టంగా భావిస్తానని చెప్పారు. మైనార్టీల సంక్షేమానికి సీఎం నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.

## అతిసార వ్యాధి పట్ల అప్రమత్తత అవసరం



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** అతి సార వ్యాధి పట్ల వైద్యులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారిని డాక్టర్ సుధారాణి అన్నారు. శనివారం మండలంలోని పచ్చికాపలం ఆరోగ్య కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారిని పీహెచ్సీలో ఎం పి హెచ్ ఎస్ ల పనితీరుపై అసహనం వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో వారు అంకిత భావంతో పనిచేయాలని లేనియెడల వారిపై చర్యలు చేపట్టనున్నట్లు హెచ్చరించారు. అదేవిధంగా సిహెచ్ఓలు యాక్టివ్‌గా పని చేయాలన్నారు. అనంతరం పీహెచ్సీ లోని పలు గదులను ఆమె పరిశీలించారు. ఆపరేషన్ గది శుభ్రత లేకపోవడంతో ఇదేమిటని వైద్యులను ప్రశ్నించారు. రోగుల విశ్రాంతి గది శుభ్రతకు నోచుకోకపోవడంతో ఆమె వైద్యాధి కారి కృష్ణ చైతన్యను శుభ్రతను పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వైద్యం పొందుతున్న రోగులను విచారించారు. రోగులకు ఎక్కించే సెలైన్ బాటిల్ లను ఎందుకు దంపు చేస్తున్నారని ప్రశ్నించారు. పీహెచ్సీలోని పలు రికార్డులను ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. వైద్యాధికారి గదిలో వ్యక్తిగత ఫోటోలు ప్రదర్శన ఇవ్వడంతో జిల్లా వైద్యాధికారిని వైద్యులపై మండిపడ్డారు. వెంటనే వాటిని తొలగించాలని ఆదేశించారు. అనంతరం తిరుమలయ్య పల్లి, దేవళం పేట, బొమ్మేపల్లిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మంజూరు చేయాలని ప్రజలు ఆరోగ్య శాఖ మంత్రికి వినతిని ఇవ్వడం పట్ల ఆమె మూడింటిని పరిశీలించారు.

## పూర్వ విద్యార్థులు మెట్టు ఉన్నత పాఠశాలకు కుర్చీల వితరణ



**చిట్టమూరు మేజర్‌న్యూస్:** మండలంలోని మెట్టు ఉన్నత పాఠశాలకు ఆటోమోటివ్ 2023-25 విద్యార్థులు కుర్చీలను శనివారం విరాళంగా అందజేశారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని 2023-25 ఆటోమోటివ్ సబ్జెక్టు బ్యాచ్ కు చెందిన విద్యార్థులు గురువుల జ్ఞాపకార్థం తాము చదివిన పాఠశాలకు కుర్చీలను వితరణగా అందజేసినట్లు తెలిపారు.పరికరాల ద్వారా పనిలో నైపుణ్యం సాధించగలంగానీ, విలువలు నేర్పి,జీవితానికి మార్గం నిర్దేశించేది గురువు లేనని కుర్చీలపై సందేశనాత్మక నినాదాలతో బహూకరించారు. పాఠశాలకు కుర్చీలు బహూకరించిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ధన్యవాదాలు తెలియజేశారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మిషన్ శక్తి సంకల్ప్



**గూడూరు, మేజర్‌న్యూస్:** మిషన్ శక్తి సంకల్ప్ కార్యక్రమంలో సిఐడిఎస్ సిడిపిఓ మెహబూబి ఆధ్వర్యంలో నిర్వహించారు. శనివారం ఉదయం చిల్లకూరు మండలం కడివేడు ఉన్నత పాఠశాలలో మిషన్ శక్తి సంకల్ప్ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు హక్కులు, మంచి స్పర్శ, చెడు స్పర్శ, స్వీయ సంరక్షణ, మొదలగు అంశాలపై అవగాహన కల్పించారు. చిన్నారులు ఒక లక్ష్యంతో చదువు కొనసాగించాలని సంకల్పం తీసుకోవాలన్నారు. కిషోర్ బాలికలకు కిషోర్ వికాసం ద్వారా నిర్వహిస్తున్న కార్యక్రమాలను వివరించారు. పిల్లలతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ఎసిడిపిఓ శారదమ్మ, సూపర్ వైజర్ రేణుకమ్మ, అంగన్‌వాడి వర్కర్లు సుజన, పద్మ, పాఠశాల ఉపాధ్యాయులు సుజీవన తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల చేతిలో ప్రభుత్వ సేవలు



**వాకాడు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం వాట్సప్ గవర్నర్స్ ద్వారా ప్రజల చేతిలోనే ప్రభుత్వ సేవలను వినియోగించుకోవాలని వాకాడు ఎంపీడీవో శ్రీనివాసులు తెలిపారు. శనివారం మండల కేంద్రమైన వాకాడు అశోక పిల్లర్ సెంటర్ వద్ద వాట్సప్ గవర్నర్స్ సేవలపై ఎంపీడీవో శ్రీనివాసులు, తాసిల్దార్ సయ్యద్ ఇక్బాల్ లు ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది ఇంటింటికి వెళ్లి మన మిత్ర కార్యక్రమం పై అవగాహన కల్పించి, ప్రతి ఇంటికి ఒక సర్వే చేయాలని సూచించారు, దీంతో ప్రజలకు త్వరగా ప్రభుత్వ సేవలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. తాసిల్దార్ సయ్యద్ ఇక్బాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మరింత సేవలను ప్రజలకు చేరువయ్యే అన్ని ప్రభుత్వ పథకాలు వచ్చే విధంగా ప్రభుత్వ వాట్సప్ గవర్నర్స్ యాప్ పెట్టిందన్నారు, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవచ్చని తాసిల్దార్ కోరారు. ఈ ర్యాలీలో డిప్యూటీ ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మెగా కార్పొరేట్ క్రికెట్ లీగ్ -2025 ప్రారంభం




**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** శనివారం స్థానిక ఎస్.వి యూనివర్సిటీ స్టేడియం నందు మెగా కార్పొరేట్ క్రికెట్ లీగ్ -2025 -8వ ఎడిషన్ ను వర్సిటీ వైస్ ఛాన్సెలర్ సిహెచ్.అప్పారావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడు,ఆంధ్రప్రదేశ్ సిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు చీర్ల కిరణ్ ల చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు.గత ఏడు సంవత్సరాలుగా జరుగుతున్న ఈ టోర్నమెంట్ లో పాల్గొనే వివిధ ప్రభుత్వ ఉద్యోగుల మధ్య స్నేహ బంధం ఏర్పడడానికి మరియు ఉద్యోగులు శారీరకంగా,మానసికంగా ఉల్లాసంగా ఉండాలనే ఉద్దేశంతో ఈ టోర్నమెంట్ ను నిర్వహిస్తున్నామని, సంవత్సరానికి ఒక సారి జరిగే ఈ టోర్నమెంట్ ను జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ సూచన మేరకు ఈ సంవత్సరం నుండి రెండు సార్లు నిర్వహిస్తున్నట్లు చీఫ్ ఆర్గనైజర్ చీర్ల కిరణ్ తెలిపారు.ఈ టోర్నమెంట్ నందు మొత్తం 12 జట్లు పాల్గొంటున్నాయని, అందులో 1.తిరుపతి జిల్లా కలెక్టర్ జట్టు,2. మాస్టర్ బ్లాస్టర్స్ (టీటీడీ) జట్టు,3.ఎస్వి యూనివర్సిటీ జట్టు, 4.రూరల్ వాటర్ డిపార్ట్మెంట్ జట్టు, 5.తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ జట్టు,6.పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ జట్టు,7.నేషనల్ సంస్కృత యూనివర్సిటీ జట్టు, 8.ఇండియన్ రైల్వేస్ జట్టు, 9.ఏపీఎస్పీడీసీఎల్ జట్టు, 10.బిఎస్ఎన్ఎల్ జట్టు, 11.అమరరాజా జట్టు, 12.తిరుపతి సచివాలయం జట్టు పాల్గొంటున్నాయని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో ఎస్వి, యూనివర్సిటీ ఎంప్లాయిస్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ మురళి, ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం,జాయింట్ సెక్రటరీ ముత్తు,టీటీడీ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ సెక్రటరీ నారాయణ, ఆర్గనైజెర్లు యుగంధర్, చంద్ర,12 జట్ల కెప్టెన్ లు, క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ప్రారంభ మ్యాచ్ కలెక్టర్ జట్టుకు మరియు ఎస్వి యూనివర్సిటీ జట్ల మధ్య జరిగిందని ఆర్గనైజర్ లు తెలిపారు.

## మానవ జీవనసరళిని మార్చేదే భగవద్గీత : శ్రీకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** మానవ జీవన సరళని మార్చేది భగవద్గీత ఒకటేనని శ్రీకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మల్లెంబాకం మునికృష్ణారెడ్డి తెలిపారు శనివారం ఆయన శ్రీకాళహస్తి దేవస్థానం ఏఈఓ మోహన్‌కి భగవద్గీత మకరందాన్ని అంద జేశారు. ఈ సందర్భంగా మల్లెంబాకం మునికృష్ణా రెడ్డి మాట్లాడుతూ నా దేశం ఒక భవద్గీత, నా దేశం అగ్నిపునీత సీత, నా దేశం కరుణ తరంగా ,నా దేశం ఉత్తరంగ తరంగా గంగా అని, శ్రీ శ్రీ పలికిన పలుకులు అమృత సత్యం అని. ప్రతి ఒక్కరికి భగవ ద్గీత మార్గం చూపించి సత్ప్రవర్తన నడిపించడానికి నా వంతు ప్రయ త్నం చేస్తానని తెలిపారు. నేటి ఈ ఉరుకులు పరు గులు జీవన వ్యవస్థలో తమ గమ్యాన్ని మరిచి అడ్డది డ్డంగా వ్యవహరిస్తు న్నారని ప్రతి ఒక్కరు సరైన మార్గంలో నడవాలంటే తమ సమస్యల నుంచి పరిష్కారం లభించాలంటే మానసిక ప్రశాంతతతో మనిషి జీవనం కొనసాగా లంటే భగవద్గీత చదవటం వినడం ఒక్కటే సరైన మార్గమని తెలిపారు. ప్రతి ఒక్కరు ప్రతినిత్యం భగవ ద్గీతను ఆచరించి సరైన మార్గంలో జీవన విధానాన్ని కొనసాగించాలని పేర్కొన్నారు భగవద్గీత చదవాలని కోరిక ఉన్నవారు నన్ను సంప్రదిస్తే వారికి ఉచితంగా భగవద్గీత మకరందాన్ని అందచేస్తానన్నారు.



## 14న "బలిజ సేన" రాష్ట్రస్థాయి సమావేశం

-ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ పిలుపు

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** ఈనెల 14వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు స్థానిక ఆర్టీసీ బస్ స్టేషన్ ఎదురుగా ఉన్న హోటల్ ఉదయ్ ఇంటర్నేషనల్ నందు"బలిజ సేన"రాష్ట్రస్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు "బలిజ సేన" రాష్ట్ర అధ్యక్షుడు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ తెలిపారు.శనివారం సాయంత్రం స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ఈ సమావేశంలో రాష్ట్ర జిల్లా నగర పట్టణ మండల గ్రామ కమిటీ అలాగే వివిధ కాపు బలిజ సంఘాల నాయకులు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా బలిజ, కాపు, తెలగ,ఒంటరి ఎదుర్కొం టున్న సమస్యలపై వారి వారి అభిప్రాయాలను తెలియజేయడా నికి ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన వివరించారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ సురేష్ మాట్లాడుతూ.. 14వ తేదీ జరిగే ఈ సమావేశానికి బలిజ పెద్దలు యువకులు,స్త్రీలు అందరూ విచ్చేసి తమ తమ అభిప్రాయాలను చెప్పవచ్చన్నారు. సమావేశంలో బలిజ సేన ప్రతినిధులు కేఎన్.ప్రసాద్,ఆముదాల వెంకటేష్, భాసికర్ల రఘు,సుబ్రహ్మణ్యం, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఏర్పేడులో డ్రైనేజీ పనులకు భూమి పూజ



**ఏర్పేడు, మేజర్ న్యూస్ :** ఏర్పేడు పంచాయతీలో 5,00,000 ఆర్‌డబ్ల్యుఎస్ డ్రైనేజీ పనులకు భూమి పూజ శనివారం చేశారు. టీడీపీ నాయకులు. మండలం తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు పేరం నాగరాజ నాయడు మాట్లా డుతూ ఏర్పేడు మండలాన్ని తెలుగుదేశం ప్రభుత్వం అద్భుతంగా అభివృద్ధి చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు క్రిష్ణవేణి, బాలాజీ, కేసినని సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పుష్కలంగా యూరియా అందుతుంది

**- టీడీపీ మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య**



**పెళ్లకూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని 24 పంచాయతీలో ఉన్న రైతులకు రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వం ద్వారా యూరియా పుష్కలంగా అందుతుందని టీడీపీ మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య అన్నారు.ఈ సందర్భంగా వారు మీడియా తో మాట్లాడుతూ... రాష్ట్రంలో యూరియా కొరత లేనప్పటికీ వైసీపీ బ్యాచ్ మాత్రం అసత్య ప్రచారంతో రైతులను ఆందోళనకు గురి చేసేందుకు కుట్ర చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందే కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ తొలి విడత నిధులను రైతుల ఖాతాలో జమ చేసిందన్నారు. దీంతో రైతులకు ఖరీఫ్ పంట పెట్టుబడులకు సమస్య లేకుండా పోయిందన్నారు. అందుకే మండలంలో ఉన్న రైతులు సంతోషంగా సాగుకు ఉపక్రమించారన్నారు. రైతులు ఆనందం వైసిపి నాయకులకు నచ్చడం లేదనే లేని సమస్యలను ఉన్నట్టుగా చూపిస్తూ రైతులను తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నిస్తోందన్నారు. వైసిపి నాయకులు తప్పుడు రాజకీయాలు చేసి వికృతానందం పొందుతున్నారని వారు మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు స్వర్ణముఖి ఆనికట్టు ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ దామెర ప్రసాద్ నాయుడు,నాయుడుపేట ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ పునబాక పోలయ్య నాయకులు మదన్ మోహన్ నాయుడు,నేలవల్లి సిద్దులయ్య నాయుడు, తాళ్ల యుగంధర్, సన్నారెడ్డి వేణురెడ్డి, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## దేవళం పేటలో పిహెచ్‌సి ఏర్పాటుకు పరిశీలన



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని దేవళంపేటలో నూతనంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు కు జిల్లా వైద్యాధికారిని సుధారాణి శనివారం పరిశీలించారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వి.ఎం థామస్ చొరవతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరుకు ప్రతిపాదన పంపడం జరిగినది. దీనిపై జిల్లా వైద్యాధికారిని సుధారాణి నాయకులు, గ్రామస్తులతో చర్చించి, స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో దేవళంపేట సోక్రటీస్ ఇంగ్లీష్ మీడియం కరస్పాండెంట్ గుణశేఖర్, భాష్యం సతీష్ నాయుడు, ప్రజలు పాల్గొన్నారు.

# జాతీయ మహిళా సాధికారిత కాన్ఫరెన్స్ ఏర్పాట్లపై సమీక్ష

**సెప్టెంబర్ 14, 15న తిరుపతి జిల్లాలో జరుగు జాతీయ మహిళా సాధికారిత కాన్ఫరెన్స్**

**ఏర్పాట్లపై సమీక్షించిన ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ సెక్రెటరీ జనరల్ ప్రసన్నకుమార్**

**జాతీయ మహిళా సాధికారిత కాన్ఫరెన్స్‌కు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి**

**జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఈనెల 14, 15వ తేదీలలో తిరుపతి జిల్లాలో జరుగు జాతీయమహిళా సాధికారిత కాన్ఫరెన్స్‌కు చేపట్ట వలసిన ఏర్పాట్లపై ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ సెక్రెటరీ జనరల్ ప్రసన్న కుమార్ జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, జాయింట్ కలెక్టర్ శుభంబన్సల్, మునిసిపల్ కమిషనర్ నారపు రెడ్డి మౌర్యలతో కలిసి శనివారం ఉదయం స్థానిక కలెక్టరేట్ మినీ కాన్ఫెరెన్స్‌హాల్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. జాతీయ మహిళా సాధికారితకు కాన్ఫరెన్స్ విజయవంతమయ్యేలా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబందిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ సెక్రెటరీ జనరల్ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ జాతీయ మహిళా సాధికారితకు కాన్ఫరెన్స్‌కు దేశంలోని ప్రతి రాష్ట్రం నుండి సభ్యులు హాజరవుతారన్నారు. వీరందరూ రెండు రోజులు మహిళలల సమస్యల మీద సుదీర్ఘంగా చర్చిస్తారని, ఈ కార్యక్రమాన్ని



అన్నిశాఖల వారు సమన్వయంతో విజయవంతం చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 14, 15 వ తేదీలలో జాతీయ మహిళా సాధికారితకు కాన్ఫరెన్స్‌కు అన్ని రాష్ట్రాల నుండి మహిళా ప్రతినిధులు రానున్నారని అలాగే లోక్ సభ, శాసన సభ స్పీకర్లు, రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రి, మంత్రులు ఇతర ప్రముఖులు విచ్చేయనున్నారని ఇందులో భాగంగా వివిధ శాఖల అధికారులకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. అనంతరం తిరుపతి రాహుల్ కన్వర్షన్ సెంటర్ నందు జరుగు జాతీయ మహిళా సాధికారిత కాన్ఫరెన్స్‌కు సంభందించి ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ సెక్రెటరీ జనరల్ ప్రసన్నకుమార్, ఎస్పీ హర్షవర్ధన్ రాజు, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, మునిసిపల్ కమీషనర్ నారపు రెడ్డి మౌర్య, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షిలతో కలిసి ముందుస్తూ ఏర్పాట్లపై పరిశీలించి వేదిక నందు ఏర్పాటు చేయవలసిన మౌలిక వసతులను, వాహనాల పార్కింగ్ ఏర్పాట్లు చేయాలనీ ఎటువంటి ఆటంకాలు కలగకుండా సంబందిత అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నరసింహులు, తిరుపతి, శ్రీకాళహస్తి, ఆర్‌డిఓలు రామ్మోహన్, భానుప్రకాష్ రెడ్డి, ప్రోటోకాల్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శివశంకర్‌నాయక్, అడిషినల్ ఎస్పీ రవిమనోహరాచ్చారి, డిపిఓ సుశీలదేవి, తిరుపతి, చంద్రగిరి డిఎస్పీలు, ఏపీఎస్పీ డీసీఎల్ ఎస్పీ సురేందర్‌నాయుడు, టూరిజం ఆర్‌డి రమణ ప్రసాద్, డిఐపిఆర్ఓ పి.గురుస్వామిశెట్టి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.





## చంద్రగిరి కోటను సందర్శించిన కలెక్టర్

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** ఈనెల 14, 15వ తేదీలలో తిరుపతి జిల్లాలో జరుగు జాతీయ మహిళా సాధికారిత కాన్ఫరెన్స్‌కు సంబంధించి ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ సెక్రెటరీ జనరల్ ప్రసన్నకుమార్‌తో కలిసి చంద్రగిరి కోట నందు ముందుస్తూ ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, తదితర అధికారులు పరిశీలించారు. భద్రత ఏర్పాట్లపై పురావస్తు శాఖ అధికారులతో చర్చించారు. కోట ఆవరణంలో చేయాల్సిన ఏర్పాట్లుపై అధికారులకు జిల్లా కలెక్టర్ వాళ్ళు సూచన చేశారు.



## టిడ్కోఇళ్లను పరిశీలించిన ఎమ్మెల్యే నెలవల

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** 80శాతంకు పైగా పూర్తయిన టిడ్కోఇళ్లను లబ్ధిదారులకు అందించడంలో గత వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ విమర్శించారు. ఉమ్మడి నెల్లూరు జిల్లా నాయుడుపేటలోని బిరదవాడ వద్ద ఏర్పాటు చేసి ఉన్న టిడ్కో గృహాలను ఎమ్మెల్యే విజయ శ్రీ మున్సిపల్ కమిషనర్ ఫజులుల్లా, మున్సిపల్ వైస్‌చైర్మన్ షేక్ రఫీ, టిడ్కో అధికారులతో కలిసి పరిశీలించారు. టిడ్కో గృహాలను పరిశీలించి ఇక్కడ కల్పించినవసతులపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రాంతంలో ఏర్పాటు చేసి ఉన్న మరుగునీటి శుద్ధి కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే విజయశ్రీ మాట్లాడుతూ పేదలకు సొంత ఇంటికాలను సహకారం చేసే విధంగా గత టిడిపి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టిడ్కో గృహాలకు శ్రీకారం చుట్టి 80 శాతం వరకు పూర్తి చేశారని అయితే గత వైసిపి ప్రభుత్వం ఈ గృహాలను పూర్తి చేసి లబ్ధిదారులకు అందించడంలో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించారన్నారు. ఈ క్రమంలో టిడ్కో గృహాలను పూర్తి చేసి లబ్ధిదారులకు అందించే విధంగా మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. నాయుడుపేట సూళ్లూరుపేట, మున్సిపాలిటీల పరిధిలో సుమారు 5వేల టిడ్కో గృహాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. త్వరలోనే ఈ గృహాలను అని వస్తువులు కల్పించి లబ్ధిదారులకు అందించే విధంగా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు.



## తాతయ్యగుంట గంగమ్మ ఆలయ చైర్మన్‌గా బాలసుబ్రమణ్యం రెడ్డి ?

**మరో వారం రోజుల్లో ఉత్తర్వులు వెలువడే అవకాశం**

**నేతలను ప్రసన్నం చేసుకోవడంలో నిమగ్నమైన ఆశావహులు**

**తమకే అంటూ ధీమా వ్యక్తం చేస్తున్న నాయకులు**

**తిరుపతి, మేజర్‌న్యూస్:** వెంకటేశ్వర స్వామి చెల్లెలైన తాతయ్యగుంట గంగమ్మ ఆలయ పాలకమండలి చైర్మన్ రేసులో పలువురు ఆశావహులు పోటీ పడుతున్నారు. టౌన్‌బ్యాంకు మాజీ డైరెక్టర్, తెలుగు దేశం పార్టీ సీనియర్ నేత బండారి బాల సుబ్రమణ్యం రెడ్డికి చైర్మన్ పదవి వివరించనున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నారు. రాష్ట్రస్థాయి నేతలను ప్రసన్నం చేసుకునేందుకు ఇప్పటికే పోటీలో ఉన్న అభ్యర్థులందరూ అమరావతి బాట పట్టారు. రాష్ట్ర నాయకులను ప్రసన్నం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. మరో వారం రోజుల్లో బాలసుబ్రమణ్యం రెడ్డి పేరు పార్టీ అధిష్టానం ప్రకటించే అవకాశం ఉందని ఆయన సన్నిహితులు చెబుతున్నారు.



ఈయనే చైర్మన్‌గా సమర్థవంతమైన వ్యక్తిగా ఆధ్యాత్మిక భక్తి భావం కలిగిన వారుగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చెప్పుకొస్తున్నారు. అయితే పోటీలో ఉన్న కూటమి నాయకులు మరి కొంతమంది తమకే చైర్మన్ పదవి వరిస్తుందంటూ కూటమి నాయకుల ముందు చెప్పుకుంటున్నారు.

**చైర్మన్ బరిలో 8 మంది ఆశావహులు...** తాతయ్యగుంట గంగమ్మ ఆలయ చైర్మన్ పదవి కోసం ఎనిమిది మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. అలాగే పాలకమండలిలో చోటు కోసం 42మంది అభ్యర్థులు ఇటీవల దరఖాస్తు చేసుకున్న విషయం అందరికీ తెలిసిందే. పోటీ పడుతున్న వారిలో తెలుగుదేశం పార్టీ నుంచి ఆరు మంది జనసేన నుంచి ఇద్దరు బిజెపి నుంచి ఒకరు చైర్మన్ పదవి కోసం ఆశిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే వారంతా అమరావతిలో నాయకులను ప్రసన్నం చేసుకునే పనిలో నిమగ్నమైనట్లు తెలిసింది. బండారి బాలసుబ్రమణ్యం రెడ్డి కుటుంబం మొదటి నుంచి రాజకీయ నేపథ్యం కలిగిన వారు. ఈయన నాలుగు పర్యాయాలు తిరుపతి కోపరేటివ్ టౌన్ బ్యాంకు డైరెక్టర్ పనిచేశారు. మాజీఎమ్మెల్యే వెంకటరమణ అనుచరుడుగా తెలుగుదేశం పార్టీలో కొనసాగుతున్నారు. 2024 ఎన్నికలలో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి అయిన ఆరణి శ్రీనివాసులు గెలుపు కోసం రాత్రింబవళ్లు కష్టపడి ఆయనకు ఇన్చార్జిగా అప్పగించిన డివిజన్లలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి సుగుణమ్మ ఆదేశాల మేరకు ఆరణి శ్రీనివాసులుకు అత్యధిక మెజార్టీ వచ్చేలా కృషి చేశారు. నిబద్ధత, క్రమ శిక్షణ తెలుగుదేశం పార్టీ ఆదేశాలను పాటిస్తూ పార్టీ బలోపేతం కోసం ఆనాటి నుంచి నేటి వరకు పనిచేస్తున్నారు. తిరుపతి నియోజకవర్గంలోని రెడ్డి సామాజికవర్గంలో బలమైన నాయకుడిగా గుర్తింపు కలిగిన వ్యక్తి బాలసుబ్రమణ్యం రెడ్డి. తాతయ్యగుంట గంగమ్మ ఆలయ పాలక మండలి చైర్మన్ 24 ఏళ్ల క్రితం రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి ఉండేవారు. అప్పటినుంచి నేటి వరకు ఆ సామాజిక వర్గానికి చైర్మన్ పదవి వరించిన దాఖలాలు లేవు. ఇక పోతే తెలుగుదేశంపార్టీ నగర ప్రధానకార్యదర్శి మహేష్‌యాదవ్ తెలుగుదేశం పార్టీలో ఉంటూ జనసేన పార్టీకి చెందిన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుతో ఎన్ని కల సమయం నుండి జతకట్టి కూటమి ప్రభుత్వ కార్యక్రమాలలో ఆయన వెంట నడుస్తున్నారు. ఎమ్మెల్యే మహేష్‌యాదవ్‌కు చైర్మన్ పదవి కోసం సిఫా రసు చేశారు. ఎమ్మెల్యే మహేష్, జనసేన పార్టీకి మధు బాబు, హరీష్‌శంకర్‌ల కూడా సిఫారసు చేశారు. ఇకపోతే తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు బాలసుబ్రమణ్యం రెడ్డి, కంకణాల రజనీకాంత్ నాయుడు, ఆముదాల తులసి, జలపోతు చంద్రశేఖర్ రెడ్డి, మన్యం శ్రీనివాసులు, ఆనంద్ యాదవ్ చైర్మన్ పదవి ఆశిస్తున్న వారిలో ఉన్నారు. ఇకపోతే బిజెపికి అవకాశం ఇస్తే మాత్రం పొనగంటి భాస్కర్ పేరును పరిశీలించాలని ఆ పార్టీ నాయకులు సిఫారసు చేసినట్టు సమాచారం. అయితే వయసు రీత్యా, సామాజిక సమీకరణల నేప థ్యంలో ఆధ్యాత్మిక భక్తిభావం కలిగిన బండారి బాలసుబ్రమణ్యం రెడ్డి చైర్మన్ పదవికి అన్ని విధాలుగా అర్హుడని ఆయన అనుచరులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు చెబుతున్నారు.



**చైర్మన్ పదవి ఎవరిని వరిస్తుందో...** తాతయ్యగుంట ఆలయ పాలకమండలి చైర్మన్ పదవికి పోటాపోటీగా ఆశావహులు ఉన్నారు. అయితే వారిలో ఎవరిని వివరించనుందో... ఆ గంగమ్మ తల్లి ఆశీస్సులు ఎవరికి ఉన్నాయో మరో వారం రోజుల్లో తేలిపోనుంది. అంతవరకు ఆశావహులతో పాటు తిరుపతి నియోజకవర్గ ప్రజల్లో కూడా ఉత్కంట కొనసాగే అవకాశం ఉంది. తాతయ్య గుంట గంగమ్మ గుడి పాలకమండలి సభ్యులకు మొత్తం 42 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్న విషయం తెలిసిందే. వారిలో ఎంతమంది పాలకమండలి సభ్యులుగా ఎవరేవరి పేర్లు వెలువడుతాయోనని కూటమి నాయకులు కళ్ళల్లో ఒత్తులు వేసుకుని ఎదురుచూపులు చూస్తున్నారు.

# ప్రభుత్వ సొత్తుకు భద్రత కరువు

(మొదటిపేజీ తరువాయి)

అయితే దీనిని ఆసరాగా తీసుకున్న అసిస్టెంట్ లైన్‌మెన్ కౌశిక్ అనేవ్యక్తి ఇంటి దొంగను ఈశ్వరుడు కూడా పట్టలేడు అన్న సంధంగా మారి రైతుల పేరుతో విద్యుత్ తీగలు, క్లాంపులు, డిస్కిలు, కసారంలు వంటి ప్రభుత్వ సొత్తులను ఒక ప్రవేటు మద్దిపట్లపల్లిలో ఉన్న ఒక షాపులో నిల్వ ఉంచి బ్లాక్‌లో విక్రుయించి లక్షలు రూపాయలు దుర్వినియోగం చేస్తున్నారనడానికి నిల్వవుంచిన విద్యుత్ పరికరాలే నిదర్శనం. విద్యుత్ శాఖలో అసిస్టెంట్ లైన్‌మెన్ కౌశిక్ ఇంటి దొంగగా అవతారమెత్తి లక్షలరూపాయలు విలువచేసే విద్యుత్ పరికరాలను బ్లాక్‌లో విక్రయించి ప్రభుత్వ ఆదాయానికి లక్షలరూపాయలు గండి కొడుతున్నట్లు సర్వత్రా విమర్శలు వెళ్ళువెత్తుతున్నాయి. ప్రభుత్వ అధికార్లు పట్టించుకోకపోవడం చేత విద్యుత్‌శాఖలో ఇంటిదొంగలుగా తయారై విద్యుత్ పరికరాలు దొంగతనాలు చేసి బ్లాక్‌లో విక్రయించి లక్షలరూపాయలు దుర్వినియోగం చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. విద్యుత్ పరికరాలు విక్రయించిన నగదులో సభందిత ఏఈకి కూడా వాటా ఉన్నట్లు సమాచారం. విద్యుత్ శాఖలో అసిస్టెంట్ లైన్‌మెన్ కౌశిక్‌కి విద్యుత్ పరికరాలును రైతు లకు బ్లాక్‌లో విక్ర యించి నగదు



వసూళ్ళు చేసుకోవడం వెన్నతో పెట్టిన విద్యగా మారిందని విద్యుత్ శాఖలో కొందురు పేర్లు చెప్పటానికి ఇష్టపడని సిబ్బంది చెప్పుతున్నారు.




కావున ఎప్పటికైనా ప్రభుత్వ విద్యుత్ శాఖ సొత్తును ప్రైవేటు షాపులో నిల్వవుంచి రైతులకు బ్లాక్‌లో విక్రుయించి లక్షలు రూపాయలు దుర్వినియోగం చేసి ప్రభుత్వ ఆదాయానికి లక్షలు రూపాయలు గండి కొటుతున్న విద్యుత్‌శాఖ ఇంటి దొంగపై సమగ్రమైన విచారణ జరిపి తగు చర్యలు తీసుకొని ప్రభుత్వ సొత్తులకు రక్షణ కల్పించాలని పలువురు స్థానికురైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**మాదృష్టికి వస్తే తగు చర్యలు తీసుకొంటాం: మద్దిపట్లపల్లి అసిస్టెంట్ ఇంజనీరు...**మద్దిపట్లపల్లి 33/11కెవి విద్యుత్ సబ్‌స్టేషన్‌లో అసిస్టెంట్ ఇంజి నీరుగా విధులు నిర్వహిస్తున్న భాస్కర్‌ను వివరణ కోరగా మద్దిపట్లపల్లి విద్యుత్ సబ్ స్టేషన్‌కు తాము జాయినింగ్ అయ్యి 5 నెలలు గడుస్తుంది.మాదృష్టికి రాలేదు. ప్రస్తుతం సిబ్బందిపైఅవగాహన లేదు. విచారిస్తాను. వాస్తవం అయితే మాపై అధికారలకు ఫిర్యాదు చేసి తగు చర్యలు తీసుకొంటామన్నారు.

**విచారించి పైఅధికారులకు ఫిర్యాదు చేస్తాం: లైన్‌మెన్ మైకిల్ రాజా**

మద్దిపట్లపల్లి సబ్‌స్టేషన్‌లో అసిస్టెంట్ లైన్‌మెన్ విద్యుత్ పరికరాలు ప్రవేటు షాపులో ఉంచి బ్లాక్‌లో రైతులకు అమ్ముకొని నగదు దుర్వినియోగం చేస్తున్న సంగతి మాదృష్టి కి రాలేదని తెలిపారు. ఈ విషయం వాస్తవం అయితే పైఅధికారులకు ఫిర్యాదు చేస్తామని అన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

**ఎస్ఆర్.పురం, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డిటి సుధారాణి శనివారం ఆరుమాకులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ హాస్పిటల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అన్ని రకాల ఆప్స్ నందు 100% అప్డేట్ చేయాలని, క్షేత్రస్థాయి సిబ్బందితో రోజువారి మానిటర్ చేసి ఎప్పటికప్పుడు ఆరోగ్య సేవలను ప్రజలకు అందేటట్టు చూడాలని తెలిపారు. అలాగే దేవళం పేట సబ్ సెంటర్ నందు కొత్త పిహెచ్సి ప్రపోజల్‌ను విజిట్ చేసి గ్రామస్తులతో మాట్లాడి వారి సలహాలను తీసుకొని ప్రభుత్వానికి సబ్మిట్ చేయడమైనది. ఈ కార్యక్రమంలో డిపిహెచ్ఓ డాక్టర్ ప్రవీణ పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ బాలాజీ చరణ్ సూపర్డెంట్ గిరిధర్ రెడ్డి స్థానిక డాక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే నానిని కలిసిన నాన్ టీచింగ్ అసోసియేషన్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానిని ఉమ్మడి చిత్తూరు జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ నాన్‌టీచింగ్ అసోసియేషన్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల నాన్ టీచింగ్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎంపికైంది. ఎమ్మెల్యేని కలిసిన వారిలో నాన్ టీచింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు కందాటి విశ్వేశ్వర రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ప్రతాప్, గాంధీ, కార్యనిర్వాహక కార్యదర్శి శంకర్ రెడ్డి, ట్రెజరర్ సాయి తేజ, మాజీ అధ్యక్షుడు మాధవరావు అన్నారు. ఎమ్మెల్యేని ఘనంగా సత్కరించారు.



## ఉపాధ్యాయ నగర్ రోడ్డులో ఆక్రమణలు తొలగించండి

**మున్సిపల్ కమిషనర్ ఎన్.మౌర్య**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరంలోని ఉపాధ్యాయనగర్ రోడ్డులో రాకపోకలకు అడ్డంగా ఉన్న ఆక్రమణలు తొలగించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికలో భాగంగా వచ్చిన వినతులను శనివారం అధికారులతో కలసి ఉపాధ్యాయనగర్, మానససరోవర్ మార్గంను సందర్శించారు. కమిషనర్ మాట్లాడుతూ ఉపాధ్యాయనగర్ మార్గంలో వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగా ఆక్రమణలు ఉన్నాయని పిర్యాదులు వచ్చాయన్నారు. ప్లానింగ్, ఇంజినీరింగ్ అధికారులు సంయుక్తంగా సర్వే చేసి ఆక్రమణలు తొలగించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. అలాగే ఉపాధ్యాయనగర్‌లో సీసీరోడ్డులేని ప్రాంతాల్లో రోడ్లు వేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఖాళీగాఉన్న ప్లాట్లలో చెత్తాచెదారం తొలగించి శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. కమిషనర్ వెంట డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఏసిపి మూర్తి, డిఈ శిల్ప, శానిటరీసూపర్ వైజర్ సుమతి ఉన్నారు.

## బేటీ బచావో- బేటీ పడావోపై విద్యార్థినులకు అవగాహన

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** పదవ తరగతి విద్యార్థినులకు సంకల్ప్ కార్యక్రమంలో భాగంగా పది రోజుల ప్రత్యేక అవగాహన శిబిరం శనివారం స్థానిక ప్రభుత్వ బాలికల హైస్కూల్‌లో 6వ నుండి 10వ తరగతి విద్యార్థినులకు బేటీ బచావో–బేటీ పడావో ప్రాముఖ్యతను వివరించే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ పి.ఆర్.ప్రదీప హాజరై మాట్లాడుతూ బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలు, వ్యక్తిగత రుతుక్రమ పరిశుభ్రత, పోషకాహారం, బాలల అక్రమరవాణా, బాలల దుర్వినియోగం, అలాగే గుడ్ టచ్–బ్యాడ్ టచ్ అంశాలపై విద్యార్థినులకు సమగ్రంగా అవగాహన కల్పించారు.



కార్యక్రమానికిచంద్రగిరి డిప్యూటీ హెల్త్ఎడ్యుకేషన్ ఆఫీసర్ టాటా బాయి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఐసిడిఎస్ సూపర్వైజర్, మహిళా పోలీసులు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేషన్ కోటాలో.. అందరికీ వాటాలు..?

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న రేషన్ బియ్యాన్ని పేదలందరికీ పక్కాగా అందించేందుకు పనిచేయాల్సిన వివిధ శాఖల అధికారులు మాఫియా, బడాబాబులతో చేతులు కలిపి ఆ బియ్యాన్ని బొక్కేస్తున్నారు. ఈ వ్యవహారంలో ఐదుశాఖల అధికారులకు ప్రతి నెలా పెద్దఎత్తున మామూళ్లు అందుతున్నాయి. తిరుపతి జిల్లాలో ఈ కోటా బియ్యాన్ని పక్కా ప్రణాళిక ప్రకారం అందిన వెంటనే ఆయా శాఖలకు చెందిన అధికారులు, క్రింది స్థాయి సిబ్బంది వాటాలు పంపుతున్నట్లు జోరుగా ప్రచారం సాగుతోంది. తిరుపతి జిల్లాలో నాయుపేట, సూళ్లూరుపేట, సత్యవేడు కేంద్రాలుగా యధేచ్ఛగా సాగుతున్న రేషన్ బియ్యం ఆక్రమరవాణా వెనుక పలువురు పెద్దలు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. వారంతా రాజకీయ నాయకుల అండదండలతో ప్రత్యక్షంగా పరోక్షంగా సహాయ సహకారాలు పుష్కలంగా అందిస్తుండడంతో జిల్లా నలు మూలల నుంచి ప్రతి నెలా 2వేల టన్నుల నుంచి 3వేల టన్నుల వరకు రేషన్ బియ్యం పక్కదారి పడుతుంది. దానివల్ల అక్రమ నల్లధనం చేతికి అందుతున్నట్లు తెలుస్తోంది. రేషన్‌బియ్యాన్ని గోతాలు మార్చేసి కాకినాడ, కృష్ణపట్నం, చెన్నై పోర్టులకు లారీల ద్వారా తరలించి పెద్ద ఎత్తున సొమ్ము చేసుకుం టున్నట్లు తెలుస్తోంది. ఈ అక్రమ రవాణాలో పెద్దఎత్తున కరెన్సీనోట్లు చేతులు మారుతున్నట్లు చెబుతున్నారు. ప్రభుత్వం పేదలకు అందించే రేషన్ బియ్యాన్ని నూటికి నూరు శాతం ప్రతి బియ్యపు గింజ పేదవాడి ఇంటికి చేరేలా చర్యలు తీసుకోవాల్సిన సివిల్ సప్లై అధికారులు వాటికి అనుబంధంగా పనిచేస్తున్న విజిలెన్స్. అలాగే తూనికలు కొలతలు, రెవెన్యూ, పోలీస్ శాఖలకు చెందిన కొంతమంది అధికారులు రేషన్ మాఫియా ఇచ్చే నెల మామూళ్లకు రుచి మరిగి వారి చేతుల్లో కీలుబొమ్మలుగా మారినట్లు తెలుస్తోంది. వీరితో పాటు కొంతమంది అధికార పార్టీకి చెందిన నేతలు కూడా బియ్యం అక్రమ రవాణాను వెనకుండి నడిపిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఫలితంగానే అక్రమార్కుల హవా మూడుబస్తాలు.. ఆరు లారీలు అన్న చందంగా బియ్యం అక్రమ రవాణాను సాగిస్తున్నట్లు తెలుస్తోంది.




**ఆ ఐదు శాఖలకు నెల మామూళ్లు**

తిరుపతి జిల్లాలో ప్రతినెలా 9250 మెట్రిక్ టన్నులకు పైగా రేషన్ బియ్యాన్ని ప్రభుత్వం సివిల్ సప్లైద్వారా పేదలకు సరఫరా చే స్తోంది. జిల్లా జాయింట్ కలెక్టర్ పర్యవేక్షణలో బియ్యం పంపిణీ కార్యక్రమం సాగుతోంది. అయితే క్షేత్ర స్థాయిలో పేదల బియ్యాన్ని అందించేలా చూడాల్సిన సివిల్ సప్లైలోని కొంత మంది జాయింట్ కలెక్టర్ ను కూడా తప్పుదారి పట్టి స్తున్నట్లు తెలుస్తోంది. అందుకు స్టాక్ పాయింట్లో పనిచేసేకొం తమంది అధికారులు దగ్గర నుంచి క్షేత్ర స్థాయిలో బియ్యం పంపిణీ విధానాన్ని తనిఖీ చేసే సిబ్బంది వరకు నెల మామూళ్లతో కొంత మంది కొనేస్తున్నట్లు తెలుస్తోంది సివిల్ సప్లై అదికారుల సహకారం లేకుండా ఇన్ని వేల టన్నులకు పైగా బియ్యాని డీలర్ల నుంచి కొనుగోలు చేయడం సాధ్యమయ్యే విషయం కాదని కొందరు చెబుతున్నారు. వారితో పాటు బియ్యం అక్రమాలపై అడ్డుకోవడానికి నిరంతరం కృషి చేయాల్సి అధికారులు మార్కెటింగ్ విజిలెన్స్, తూనికలు కొలతలు, పోలీస్ శాఖలలోని ఆయా ప్రాంతాలకు చెందిన అధికారు లక్షల్లో ముడుపులు ముట్టజెబుతున్నట్లు ప్రచారం సాగుతోంది. ఇందరి కనుసన్నల్లో సరిహద్దులు దాతుతున్నాయి, నెల రేషన్ కోటా అనగానే ఎవరి వాటాలు వారికి వెళుతున్నాయి.

జిల్లాలో 1457కు పైగా రేషన్ షాపులు ఉన్నాయి. ప్రతి నెలా 1వ తేదీ ఆయా రేషన్ షాపుల పరిధిలోని బియ్యం కార్డు లబ్దిదారుల సంఖ్యను బట్టి బియ్యాన్ని డీలర్లకు చేరుస్తారు. ఆ బియ్యాన్ని 10వ తేదీలోపు సంబంధిత లబ్ధిదారులకు ఒక్కరికి 5 కేజీల వంతున ఉచితంగా అందించాలి. అందుకు సంబంధించి సివిల్ సప్లై అధికారులు కోటా ప్రకారం ఆయా డీలర్లకు బియ్యాన్ని సరఫరా చేయాలి. అయితే ఈ ప్రక్రియలో ముందుగా కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం కొంతమంది రేషన్ కార్డు దారులకు నేటికీ రూ.10లు వంతున, అలాగే డీలర్‌కు కేజీకి ముందే డీలర్లకు చెల్లిస్తాడు. కోటా రాగానే ఆ బియ్యాన్ని పక్కా పథకంతో రహస్య గోడౌన్లను తరలించేస్తారు. అక్కడ ఆ బియ్యాన్ని గోతాలు మార్చి కాకినాడ, కృష్ణపట్నం చెన్నై ఓడరేవులకు గుట్టుచ ప్పుడు కాకుండా ఎగుమతి చేస్తారు.అ క్రమాలకు బయట పడకుండా ఉండేందుకు ఒక్కో నెలలో ఒక్కో పోర్టును ఎందుకుని బి య్యాన్ని లారీల ద్వారా ఎగుమతి చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ తరహా సలహాలు కూడా కొంత మంది అధికారులు ధనరూపేనా సంపాదిస్తున్నారు, గడిచిన ఏదాడి కాలంగా పేదల బియ్యాన్ని దోపిడీ చేస్తున్న అధికారులు అటువైపు కూడా కన్నెత్తి చూడడం లేదు, అధికారులే బియ్యాన్ని సరిహద్దులు దాటించేసి కోట్లాది రూపాయల దోచేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు రేషన్ మాఫియా డాన్‌లపై నిఘా పెట్టి కఠినమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## మండలంలో యూరియా కొరతబి లేదు

06సీటీఆర్23



– వ్యవసాయ అధికారి కిషోర్

శాంతిపురం, మేజర్ న్యూస్: శాంతిపురం మండలం నందు ప్రైవేట్ డీలర్స్ వద్ద 52 టన్నుల యూరియా అందుబాటులో ఉన్నది. వ్యవసాయ అధికారి కిషోర్ తెలిపారు మండలం లోని అబకాలదొడ్డి, బండపల్లి, కోలమడుగు,రాళ్ళబుదుగురు ఆర్ బి కే నందు నందు 40 టన్నుల యూరియా అందుబాటులో ఉన్నదిఅని. రైతులు సద్వినియోగం చేసుకోవ లని తెలిపారు. ధరకే అమ్మాలని యూరియా ధర 45 కేజీ ల బస్తా. రూ. 266.5/- మాత్రమే అమ్మవలెను.. కృత్రిమ కొరత సృష్టించి.అధిక ధరలకు అమ్మిన మరియు యూరియాతో వేరొక ఎరువులు లింక్ చేసి అమ్మినవారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని వ్యవసాయ అధికారి తెలిపారు.

## వర్సిటీలో ఘనంగా టీచర్స్ డే



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి మహిళా వర్సిటీలోని సావేరి అతిథి గృహంలో టీచర్స్ డే వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫ్.వి ఉమ, హాజరయ్యారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ప్రొ ఎన్.రజని, డీన్స్ డిప్యూటీ రిజిస్ట్రార్ అధ్యాపకులుతో విసి కలిసి డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విసి ఉమ మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో అధ్యాపకుల పాత్ర ఎంతో ఉన్నతమైన విలువలతో కూడుకున్నదని తెలిపారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా తమ అధ్యాపకులు పురస్కారాలు అందుకున్న ప్రొఫెసర్ ఎస్.రత్నకుమారి, ప్రొఫెసర్ ఎ.జ్యోతి, ప్రొఫెసర్ పి.విజయలక్ష్మి, ప్రొఫెసర్ టి.శోభా రాణి, ప్రొఫెసర్ కె.ఉషా రాణి, ప్రొఫెసర్ చి.ఎం.కుమారి చిట్టూరి, ప్రొఫెసర్ వి.నిర్మల ప్రొఫెసర్ జి.రజిత, డా.ఎం.వాణి, వై.శాంతి ప్రియలను అభినందించారు.

## ఉత్తమ అధ్యాపకురాలుగా ఆచార్య హేమ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఎస్వీయు మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ఆచార్య హేమ ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికైంది. ఈ మేరకు శనివారం వర్సిటీ ఇన్చార్జి ఉపకులపతి ఆచార్య చిప్పాడ అప్పారావు, రిజిస్ట్రర్ ఆచార్య భూపతినాయుడు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార అవార్డును ప్రదానం చేశారు. వర్సిటీలో ఇంజనీరింగ్ ఆర్ట్స్ సైన్స్ మేనేజ్మెంట్ కళాశాలలో 2024-25 సంవత్సరానికి ఉత్తమ అకాడమీక్ పర్ఫామెన్స్ ప్రదర్శించిన ప్రతిభ కలిగిన ఆచార్యులను వర్సిటీ కమిటీ ఎంపిక చేసిందన్నారు. ఇందులో భాగంగా వర్సిటీలో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో ఆచార్య హేమకు ఉత్తమ ఆచార్య అవార్డు అందజేశామని చెప్పారు. ఈ సందర్భంగా మెకానికల్ ఇంజనీరింగ్ విభాగపు ఆచార్యులు, అకడమిక్ కన్సల్టెంట్లు, పరిశోధకులు, విద్యార్థులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

## లయన్స్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం



**గూడూరు, మేజర్ న్యూస్:** గూడూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పరిష్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జోన్ 9 చైర్మన్ ఎంజెఎఫ్ లయన్ ఐ ప్రసాద్ పర్యటన సందర్భంగా పట్టణంలోని డాక్టర్ సిఆర్ రెడ్డి రిటైర్డ్ ఎంప్లాయిస్ భవనంలో ఏ చంద్రమ్మ, భాస్కరరావు ఏసీ హాల్ నందు పలువురు ఉపాధ్యాయులకు ,రిటైర్డ్ ఉపాధ్యాయులకు ఘన సన్మాన కార్యక్రమం జరిగినది. లయన్ ఎం రూపేష్ ఆర్థిక సహకారంతో శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల విద్యానిధికి 7500 రూపాయలు నగదు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో గూడూరు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లయన్ రమణయ్య, కార్యదర్శి రవిచంద్రా రెడ్డి, వీరేంద్రనాథ్, గూడూరు లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు లయన్ ఎస్కె రియాజ్ అహ్మద్, ఎంవి రమణయ్య, ఎం మురళి రెడ్డి, ఎస్ చెంచురామయ్య, డాక్టర్ కె చంద్రహాస్, వి రామమోహన్, కృష్ణబాబు, రాఘవ ఉపాధ్యాయులు ఉపాధ్యాయ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీల పురోగతి సూచిక శిక్షణా కార్యక్రమం



**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** మండలంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి కార్యాలయం సమా ఏశ భవణంలో శనివారం పంచాయతీ పురో గతి సూచిక అనే కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ భారత ప్రభుత్వం, ముఖ్యంగా పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ, గ్రామ పంచాయతీల పనితీరును అంచనా వేయడానికి, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల స్థానికీకరణలో వాటి పురోగతిని ట్రాక్ చేయడానికి ఉప యోగించే ఒక బహుముఖ ఫ్రేమ్‌వర్క్. దీనిని 'పంచాయత్ అడ్వాన్స్‌మెంట్ ఇండెక్స్ అని కూడా పిలుస్తారని. ఇది పేదరిక నిర్మూలన, జీవనోపాధి పెంపు, ఆరోగ్యం, పారిశుధ్యం, మౌలిక సదుపాయాలు, సుపరిపాలన వంటి తొమ్మిది కొలమానాల ఆధారంగా పంచాయతీల పనితీరును మదింపు చేస్తుంది. కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి లిలా మాధవి, జడ్పిటీసి దామోదర్ రాజు, సర్పంచుల సంఘం అధ్యక్షులు కృష్ణారెడ్డి, వైస్ యం. పి. పి సుధాకర్ రెడ్డి, సూపరింటెండెంట్ షబ్బీర్ అహోమ్మద్, పంచాయతీ కార్యర్శులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## "తబిలికే ఇస్తానా" సభకు అనుమతులు రద్దు చేయండి

**-శ్రీ శ్రీనివాసానంద స్వామి డిమాండ్**



**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** ఈనెల14,15 తేదీలలో చంద్రగిరి మండలం శ్రీనివాస మంగాపురం సమీపంలో ఏడు వేల మందికి పైగా ముస్లింలతో "తబిలికే ఇస్తానా"సంస్థ నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు ప్రభుత్వం ఇచ్చిన అనుమతిని తక్షణం రద్దు చేయాలని "హిందూ సాధు పరిషత్" రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ శ్రీనివాసానంద స్వామి డిమాండ్ చేశారు.శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన పలు హిందూ సంఘాల ప్రతినిధులతో కలిసి మాట్లాడారు. "తబిలికే జమానత" అనే తీవ్రవాద సంస్థ యొక్క మరో శాఖ ఈ "తబిలికే ఇస్తానా" అన్నారు.ఈ తీవ్రవాద సంస్థను గల్ఫ్ దేశాలన్నీ నిషేధించాయి. ప్రపంచ ప్రసిద్ధి కాంచిన పుణ్యక్షేత్రం, ఎందరో దేవత మూర్తులు నడయాడిన పవిత్ర భూమిపై తీవ్రవాద సంస్థలకు సభను నిర్వహించుకోవడానికి ప్రభుత్వం ఏ విధంగా అనుమతిస్తుందని ప్రశ్నించారు.కొన్ని నెలల క్రితం పెహల్గాంలో ఈ ఉగ్ర మూకలు హిందువులను దుర్మార్గంగా చంపడం జరిగింది. ఆ ఘటన మరువక ముందే ఇప్పుడు పవిత్రమైన తిరుమల తిరుపతి నందు ఈ సభకు ప్రభుత్వం అనుమతి ఇవ్వడాన్ని హిందూ సంఘాలు అన్నింటి తరపున తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈనెల 24వ తేదీ నుంచి తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి.వాటికి ఒక వారం ముందు ఈ సభ నిర్వహించడంలో ఆంతర్యం ఏంటని అనుమానం వ్యక్తం చేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో హిందువులపై,హిందూ ఆలయాలపై ఎన్నో దాడులు జరిగినా.. అప్పటి ముఖ్యమంత్రి నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరించారు.కానీ ఇలాంటి ఉగ్రవాద సంస్థల సభలకు ఆ ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదు. అందుకనే చంద్రబాబు నాయుడు లాంటి గొప్ప వ్యక్తిని గెలిపించుకుని రాష్ట్రానికి ముఖ్యమంత్రి చేశాం. అలాంటి సీఎం చంద్రబాబు ఏ విధంగా ఈ సభకు అనుమతులు ఇచ్చారో అర్థం కావడం లేదన్నారు.పవిత్రమైన పుణ్యక్షేత్రం తిరుమల తిరుపతిని టెంపుల్ సిటీగా ప్రకటించాలని కోరారు.7 వేల మందితో సభ నిర్వహిస్తామని అనుమతులు తీసుకున్న వారు,20 నుంచి 30 వేల మందితో సభ నిర్వహిస్తారు. అక్కడ ఏదైనా జరగరానిది జరిగితే దానికి పూర్తి బాధ్యత ప్రభుత్వమే వహించాలన్నారు. సమావేశంలో వివిధ హిందూ సంఘాల ప్రతినిధులు చేతన్ గాడి,చంద్రమౌళి, రమాదేవి, కిరణ్ కుమార్, బాలకృష్ణ, పుష్పసుధ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతోగణేష్ నిమజ్జన కార్యక్రమం



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ కేంద్రంలో గ్రామస్తులు ఏర్పాటు చేసిన గణపతి వినాయకుడిని శనివారం అత్యంత వైభవంగా నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. ప్రతిరోజు ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. యువకులు ఉట్టు కొట్టే కార్యక్రమాన్నినిర్వహించి, కానీ స్థానిక సర్పంచ్ ధనంజయవర్మ వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో గొప్ప అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. లక్కీ డ్రా లో వచ్చిన వారికి బహుమతులు అందజేశారు వినాయక మంటపంలో స్వామివారికి ప్రసాదంగా ఉంచిన పెద్ద లడ్డూను గ్రామానికి చెందిన వేలం పాటలోనిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ముఖ్య వీధుల్లో వినాయకుని రథంపై అలంకరించి మేళ తాళాలు డప్పు వాయిద్యాలు నడుమ ఊరేగింపుగా తీసుకెళ్లి స్థానిక చెరువులో నిమజ్జన కార్యక్రమం నిర్వహించి పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సిఐ హనుమంతప్ప ఏ ఎస్ ఐ కు గోవింద స్వామి, ఏలుమలై రెడ్డి గట్టి బందోబస్తు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## సీజనల్ వ్యాధులపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

**రొంపిచెర్ల మేజర్‌న్యూస్:** సీజనల్ వ్యాధులపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని రొంపిచెర్ల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ దినేష్ కుమార్ నాయక్ తెలిపారు. శనివారం స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమల వలన సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్నాయని, ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలన్నారు. క్లాస్ రూమ్స్ లో పెద్ద దోమ నివారణ కొరకు పైరత్రం స్ప్రేయింగ్ చేశారు. దోమల నివారణ ఎలా చేయాలి, నీటి నిల్వలు లేకుండా చూసుకోవటంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కాలువలో సజావుగా నీళ్లు వెళ్ళేటట్లు చూసుకోవాలని అన్నారు. నీటి కుండలపై మూతలు పెట్టాలి, దోమతెరలు వాడాలని, ప్రతి రోజు సాయంత్రాలు వేపాకు వేసుకోవాలని అన్నారు. కిటికీలకు, తలుపులకు మెష్ వేసుకోవాలని పాఠశాల ప్రత్యేక అధికారిని సుజాత ను కోరారు. దోమల వలన కలిగే వ్యాధులు మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్య, మెదడువాపు, బోధకాలు వంటి వ్యాధులు కలుగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అలాగే విద్యార్థులకు వైద్య శిబిరం నిర్వహించి, ఆరోగ్య పరీక్షలు చేసి మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ విద్యా సాగర్, సీహెచ్‌ఓ అమ్మణ్ణి, మండల ఆరోగ్య విద్యాధికారిని రాజేశ్వరి, హెల్త్ సూపర్వైజర్ పంకజం, ఎం ఎల్ హెచ్ పీ గీత శ్రీ, ఏఎన్‌ఎం మనోహర్, శివ, సుజాత, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పథకం పనుల్లో అవక తవకలపై ఎంపీ ఎంపీడీఓకు ఫిర్యాదు



**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** మండల పరిధి లోని మన్నే ముత్తేరి పంచాయితీలోని ఉలసా పడవ చిన్న ఉలసా పడవ గ్రామాల నుంచి ఉపాధి హామీ కూలీలు సూళ్లూరు పేట మండల పరిషత్ అధికారిని కలిసి మాకు 100 రోజులు పని దినాలు కల్పించి మమ్మలను ఆదుకోవాలని కోరారు. అంతే కాకుండా మా గ్రామంలో ఉపాధి హామి కూలి పనుల్లో పలు అవక తవకలు జరుగు తున్నాయని పిర్యాదు చేశారు. అదే విధంగా పనికి వచ్చే వారి పని దినాల కంటే అసలు రాని వారి పని దినాలు ఎక్కువ గా ఉన్నాయని దీనికి కారణం ఫిల్డ్ అసిస్టెంట్ కాని ఫీల్డ్ అసిస్టెంట్లు చేతి వాటమని దీనిని సంబందించి పని దినాల లిస్టు కావాలని కోరారు. మా పంచాయతీకి సంబందించి గతంలో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్లు ను పక్కన పెట్టి అదే స్థానంలో మహిళలకు అవకాశం కల్పించారు. అయితే ఆమె ఇప్పటి వరకు పనుల వద్దకు రావడం లేదని ఆమె అప్పాచి కంపినీలో ఉద్యోగం చేస్తుంటే ఆమె స్థానంలో ఆమె భర్త పెత్తనం చేస్తూ మాకు అన్యాయం చేస్తూ తన వాళ్ళకు మాత్రం పనికి రాక పోయిన వచ్చినట్లు మస్టర్లు వేస్తున్నారని అది మాకు తెలిసి మేము ప్రశ్నిస్తే నేనింతే అనడమే కాకుండా మీకు దిక్కు ఉన్న చోటకు వెల్లి చెప్పు కోండి అంటు న్నారని తెలిపారు. ఇక నైనా అధికారులు చొరవ తీసుకుని మా కు ఫీల్డ్ అసిస్టెంట్ ను ఏర్పాటు చేయాలని యంపి. డి ఓ. ని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాది హామి సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**చౌడేపల్లి రూరల్ మేజర్ న్యూస్:** మండలంలోని ఎంపీ యుపిఎస్ కోటూరు పాఠశాల నందు శనివారం ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించడం జరిగింది. పాఠశాల విద్యా ర్థులు ఉపాధ్యాయులకు ఆటలు పోటీలు నిర్వహించి బహుమతులను ప్రధానం చేశారు. ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బల్లాపురం మురళి ప్రసంగిస్తూ మాజీ ఉపరాష్ట్రపతి , రాష్ట్రపతి దివంగత నేత సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం పురస్కరించుకొని ప్రతి సంవత్సరము సెప్టెంబర్ 5వ తేదీన ఉపాధ్యాయ దినోత్సవం జరపడం ఆనవాయితని తెలియజేశారు. ఆయన విద్యాభివృద్ధికి చేసిన విశేష కృషిని కొనియాడారు. విద్యార్థులు చదువు పట్ల మక్కువ పెంపొందించుకొని అభివృద్ధి సాధించాలని బాగా చదువుకొని మంచి విద్యార్థులుగా ఎదిగి ఉత్తమ పౌరులుగా తల్లిదండ్రులకు సమాజానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. నవ సమాజం ఏర్పాటు కేవలం విద్యార్థుల ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, శివకుమార్,రమణ,భాగ్యలక్ష్మి, తేజస్విని, షాహిన్, రమణమ్మ విద్యార్థులు పాల్గొన్నారు.




## ఘనంగా గురజాల జీవన్ పుట్టినరోజు వేడుకలు

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ సోదరుడు, తెదేపా యువ నాయకుడు గురజాల జీవన్ పుట్టినరోజు వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. పార్టీ శ్రేణులు చిత్తూరు తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. గాంధీ సర్కిల్ వద్ద, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పుట్టినరోజు కేక్ కట్ చేశారు. అన్నదానం నిర్వహించారు. గుడిపాల మండల కేంద్రంలో కేక్ కట్ చేసి అన్నదానం చేశారు. పాపసముద్రం గ్రామంలో చిన్నారులకు బొమ్మలు పంపిణీ చేశారు. విద్యార్థులకు క్రికెట్ కిట్లను అందించారు. మేయర్ ఎస్ అముద, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, టిడిపి జిల్లా కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు మేషక్, ఆర్ఎస్ నాయుడు, చిత్తూరు నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు గోపాల్ ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి పూలమాలలు వేసి, పుష్పగుచ్ఛాలు అందించి, శాలువాలతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా వినాయక విగ్రహ నిమర్జనం




**ఎర్రవారిపాలెం, మేజర్‌న్యూస్:** ఎర్రావారి పాలెం మండలంలోని తెట్టిపల్లి గ్రామంలో వినాయక విగ్రహ నిమర్జనం ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన యువత 11 రోజుల పాటు వినాయక స్వామి విగ్రహాన్ని ఏర్పాటు చేసి, ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి ఏడాది పార్టీల పేరుతో వీధులలో విగ్రహాలు ఏర్పాటు చేసేవారు. అయితే ఈ ఏడాది పార్టీలకు అతీతంగా గ్రామం మొత్తానికి ఒకే వినాయక స్వామి విగ్రహం ఏర్పాటు చేసి వినాయక చవితి పండుగ జరుపుకున్నారు. ఈ ఏడాది వినాయక చవితి ఉత్సవాన్ని గ్రామస్థులు, యువతీ, యువకులు అందరూ కలసి అంగరంగ వైభవంగా నిర్వహించారు. 11 రోజుల పాటు వినోద కార్యక్రమాలు, ప్రతి రోజు ఒక ఇంటి వారు అన్నదానం చేశారు. శనివారం సామూహిక వనభోజన కార్యక్రమం నిర్వహించి 750 మందికి అన్నదానం చేశారు. అనంతరం డ్రమ్స్, డీజే తో డ్యాన్స్ వేస్తూ యువతీ, యువకులు రంగులు చల్లుకొని, టపాకాయలు పేల్చి పురవీధుల్లో విగ్రహాన్ని ఊరేగించి నిమర్జనం చేశారు.

## శివుని సేవలో హైకోర్టు జడ్జి



**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర ఆలయాన్ని శనివారం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సట్టి సుబ్బారెడ్డి సందర్శించారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి విచ్చేసిన వారికి ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయ మండపంలో స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు, వేద పండితుల ఆశీర్వచనం అందజేశారు. ఏఈవో విద్యాసాగర్ రెడ్డి, మోహన్, ఆలయ పర్యవేక్షకులు నాగభూషణం, ఏపీఆర్ఓ రవి, స్థానిక న్యాయస్థానం జడ్జి బేబీ రాణి, కోర్టు పర్యవేక్షకులు రవి ఉన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో నలుగురికి జరిమానా

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలంలో మద్యం తాగి వాహనాలు నడిపిన నలుగురు వ్యక్తులకు పుంగనూరు కోర్టు వారు జరిమానా విధించినట్లు ఎస్సై ధనుంజయ రెడ్డి తెలిపారు. మండలంలో మద్యం తాగి వాహనాలు నడిపిన వ్యక్తులపై కేసులు నమోదు చేసిన వారిలో నలుగురిని పుంగనూరు జేఎఫ్‌సిఎం కోర్ట్‌లో హాజరు పరుచగా న్యాయమూర్తి ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున జరిమానా విదించినట్లు ఎస్సై తెలిపారు. ఎస్సై మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా అధికారులు



**పెళ్లకూరు మేజర్‌న్యూస్:** జిల్లా అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ (ఏపీసి) గౌరీ శంకర్,ఏఎంఓ శివశంకర్ మండలంలోని లక్ష్మి నాయుడు కండ్రిగ, యాలకారి కండ్రిగ, దొడ్ల వారి మిట్ట తదితర గ్రామాల పాఠశాలను సందర్శించి, శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాల స్థితిగతులను పరిశీలించారు. అనంతరం పాఠశాలలు పూర్తి శిథిలావస్థలో ఉన్న వాటిని కూల్చివేసి వాటి స్థానంలో విద్యార్థుల సంఖ్యను బట్టి పాఠశాలకు భవనాల నిర్మాణం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా ఆయా పాఠశాలల, విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రధానోపాధ్యాయులు పాఠశాలల నిర్మాణం త్వరితగతిన మంజూరు చేసే విధంగా చూడాలని జిల్లా అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు, సి అర్ పి మదన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## నగరి గంగ జాతర - గరిగ ఉత్సవం ప్రారంభం



**నగరి, మేజర్ న్యూస్:** నగరి గంగ జాతర సాంప్రదాయ ఆచార వ్యవహారాల్లో భాగంగా గంగమ్మ తల్లికి ప్రీతికరమైన గరిగ ఉత్సవం (07-09-2025 ఆదివారం) ఉదయం 8 గంటలకు తలారి వీధి గంగమ్మ గుడి వద్ద ప్రారంభమవుతుంది. గంగజాతర నిర్వాహకులు. తెలిపారు. ఈ కార్యక్రమంలో నగరి భక్తులు పాల్గొనవలసినదిగా కోరడమైనది.

# గ్రానెట్ లారీని ఢీకొన్న ఆర్టీసీ బస్సు : 30 మందికి తీవ్రగాయాలు

**- అందులో 10 మందికి తీవ్ర గాయాలు**

**- నేషనల్ హైవే, 108 అంబులెన్సు సేవలు అమోఘం**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరిలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ముందు వెళ్తున్న గ్రానైట్ లారీని ఆర్టీసీ అద్దె బస్సు ఢీకొనడంతో 30 మందికి పైగా ప్రయాణికులకు గాయాలయ్యాయి. చిత్తూరు వైపు నుంచి తిరుపతికి వస్తున్న గ్రానైట్ లారీని బెంగళూరు నుంచి శ్రీకాళహస్తికి వస్తున్న ఆర్టీసీ అదె బస్సు వెనుక నుంచి ఢీకొనడంతో దాదాపు 30 మంది ప్రయాణికులకు గాయాలయ్యాయి. ఆర్టీసీ బస్సు కండక్టర్, పదికి మంది తీవ్ర గాయాలయ్యాయి. ఆర్టీసీ బస్సు డ్రైవర్ నిద్రలోకి జారుకోవడంతోనే ఈ ప్రమాదం జరిగిందని ప్రయాణీకులు తెలుపుతున్నారు. గాయపడిన క్షతగాత్రులను చంద్రగిరి ఏరియా ఆసుపత్రికి, తిరుపతి రుయా ఆస్పత్రికి నేషనల్ హైవే అంబులెన్సు, 108 ఆబులెన్సు వారు తరలించారు. ఆర్టీసీ బస్సు కొంత నిదానంగా రావడంతోనే ప్రాణ నష్టం జరగలేదని, బస్సు వేగంగా వచ్చుంటే ఎక్కువగా ప్రాణ నష్టం జరిగి ఉండేదని స్థానికులు తెలుపుతున్నారు. చంద్రగిరి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**108, నేషనల్ హైవే అంబులెన్స్ సేవలు అమోఘం**

చంద్రగిరి మండలం అగరాల వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో నేషనల్ హైవే అంబులెన్స్, 108 అంబులెన్స్ సేవలు అమోఘం. సకాలంలో స్పందించి క్షతగాత్రులను ఆసుపత్రికి తీసుకెళ్లే విషయంలో అంబులెన్స్ పైలట్, ఈఎంటీలు చొరవచూపడంతో ప్రయాణికులందరూ క్షేమంగా ఉన్నారు. ఎలాంటి ప్రాణం నష్టం వాటిల్లలేదు. దీంతో నేషనల్ హైవే అంబులెన్స్, 108 అంబులెన్స్ ఈఎంటి, పైలట్లను పలువురు స్థానికులు, ప్రయాణికులు అభినందించారు.









## చెరువు కట్ట పై వ్యర్థాలను తొలగించిన టిడిపి నాయకులు



**కుప్పం, మేజర్‌న్యూస్:** అభినవ భగీరథుడు నారా చంద్రబాబునాయుడు సంకల్ప కృషితో హంద్రీ-నీవా ద్వారా కృష్ణమ్మ జలాలు కుప్పం మండలం పరమసముద్రం చెరువు చేరుకొన్నాయి. చెరువు నిండి కాలువ ద్వారా కృష్ణమ్మ జలాలు వీరప్ప నాయన చెరువుకి నీళ్లు చేరుకోవడంతో ప్రజలు,చుట్టుపక్కల గ్రామస్తులు పెద్ద ఎత్తున నీళ్లు చూడటానికి ఆసక్తితో చెరువు కట్టమీదకు వస్తున్నారు. అదేవిధంగా కుప్పం టు క్రిష్ణగిరి నూతన రోడ్డు ప్రారంభం కావడంతో..చెరువు కట్ట పక్కన ఉన్న రోడ్డు ఉపయోగంలో లేదు.ఉపయోగంలో లేకపోవడంతో ఆ రోడ్డులో చెత్తా చెదారాలతో నిండిపోయి కుళ్ళిన కోళ్ల మాంసాలు దుర్వాసనతో ప్రజలు స్థానికులు అక్కడికి వెళ్ళి చూడలేని పరిస్థితి నెలకొంది. ఈ పరిస్థితిని స్థానిక టిడిపి నాయకులు ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ మన కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం ,ఉడా దవలప్మెంట్ అథారిటీ చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు దృష్టికి తీసుకో పోగా వారి ఆదేశాల మేరకు వెండుగంపల్లె టిడిపి నాయకులు రోడ్డుకు ఇరు వైపులా జెసిపితో శుభ్రపరచి ప్రజలకు చెరువును చూడటానికి అనుకూలంగా శుభ్రం చేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుప్పం మండలం కో క్లస్టర్ ఇంచార్జి వెడి,వెండుగంపల్లి సర్పంచ్ అభ్యర్థి మురుగేష్, జిఎంఎస్, యూనిట్ ఇంచార్జ్ రమేష్, యువత అధ్యక్షులు సేటు, స్కూల్ చైర్మన్ చంద్రశేఖర్, ఢిల్లీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## చెరువులలో గాంభూషియ చేప పిల్లలు పెంపకం



**పలమనేరు మేజర్‌న్యూస్:** పలమనేరు, గంగవరం మండలాలలో గాంభూషియా చేప పిల్లలు చెరువులలోజిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్, పలమనేరు సబ్ యూనిట్ అధికారి జయశంకర్ ఆధ్వర్యంలో నీళ్ల కుంట, బొమ్మిదొడ్డి గ్రామంలో చెరువుల నందు గాంభూషియ చేపలను వదలడం జరిగిందన్నారు. ఈ గాంభూషియా చేపలు దోమల లార్వాలను తిని దోమల వృద్ధిని అరికట్టుతుంది. తద్వారా దోమల ద్వారా వచ్చే వ్యాధులు రాకుండా అరికట్టవచ్చును. ఈ గాంభిషేయా చేపలను పలమనేరు టౌన్, రూరల్ మండలం, గంగవరం, బైరెడ్డిపల్లి మండలంలోని చెరువుల నందు జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్ పలమనేరు సబ్ యూనిట్ అధికారి జయశంకర్ ఆధ్వర్యంలో గాంభూషియ చేపలను చెరువుల నందు వదలడం జరిగినది.

## క్రీడాకారులకు శాప్ చైర్మన్ అభినందన



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** జాతీయస్థాయిలో కరాటి కిక్ బాక్సింగ్ చాంపియన్ షిప్ పోటీలలో ఉత్తమ ప్రతిభ చాటిన క్రీడాకారులను శాప్ చైర్మన్ రవినాయుడు అభినందించారు. ఆగస్టు 27 నుంచి 31వ తేదీ వరకు చెన్నైలోని నెహ్రూ ఇండోర్ స్టేడియంలో జరిగిన చిల్డ్రన్స్ అండ్ క్యాడెట్స్ నేషనల్ కిక్ బాక్సింగ్ ఛాంపియన్షిప్, ఆగస్టు 25వ తేదీ నుంచి 27వ తేదీ వరకు హర్యానాలోని కురుక్షేత్ర యూనివర్సిటీలో నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ చాటారు. కిక్‌బాక్సింగ్ క్రీడాకారిణులు దొడ్డ విద్యశ్రీ, దొడ్డ విష్ణుప్రియ, సి.జానవి, కరాటే క్రీడాకారుడు డి.అభినాథ్‌లు అసోసియేషన్ల ప్రతినిధులుతో శనివారం శాప్ చైర్మన్‌ను వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా క్రీడాకారులను శాప్ చైర్మన్ రవినాయుడు ప్రోత్సహిస్తూ భవిష్యత్తులో మరింతగా మెరుగ్గా రాణించి అత్యధిక పతకాలు రాష్ట్రంతో పాటు జిల్లాకి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## గరుడ వాహనం తయారీకి అనుమతులు ఇవ్వండి

**- ఆలయ సలహా సభ్యులు**



**నగరి, మేజర్ న్యూస్:** స్థానిక తిరుమల తిరుపతి దేవస్థానము అనుబంధంలోనున్న శ్రీదేవి భూదేవి సమేత కరియమాణిక్య స్వామి ఆలయంలో దాతల సహకారంతో గరుడ వాహనం సిద్ధం చేయడానికి టీటీడీ వి ఆర్ నాయుడు సంసిద్ధత వ్యక్తము చేశారని ఆలయ అభివృద్ధి సలహా కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గరుడ వాహనం సిద్ధం చేసి ఇవ్వడానికి దాతలు ముందుకు వస్తున్నారని ఈ దైవ కార్యమునకు టీటీడీ వారి నుంచి అనుమతులు ఇప్పించాలని ఈ నెల 3వ తేదీన నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్‌ను ఆయన నివాసంలో కలవడం జరిగిందన్నారు. వెంటనే స్పందించిన ఆయన టీటీడీ వారికి లేఖద్వారా సమాచారం అందించడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే సూచించడంతో టీటీడీ పాలక మండల అధ్యక్షుడు కార్యాలయం నుండి నుంచి ఆహ్వానం అందిందని ఈ మేరకు శనివారం టీటీడీ చైర్మన్ ని వారి కార్యాలయంలో కలిశామన్నారు. సానుకూలంగా స్పందించిన ఆయన వెంటనే తగు చర్యల నిమిత్తం జేఈవోకు ఆదేశాలు జారీచేయడం జరిగిందన్నారు. గరుడ వాహనాన్ని దాతల ద్వారా తయారు చేసి ఇవ్వడానికి వీలున్నంత తొందరగా వారికి సహకరించాలని జెఈఓ నకు సిఫార్సు చేశారు . ఆయన సహకారం మరువలేనిదన్నారు. త్వరలో గరుడ వాహనాన్ని సిద్ధం చేసి ఆలయానికి అందిస్తామన్నారు. దీంతో ఆలయానికి పంచలోహ గరుడవాహనం లేదన్న కొరత తీరిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సలహా సభ్యులు జ్యోతినాయుడు, ఆనం సురేష్ నాయుడు, జి రాజ శేఖర్, ఎన్‌సీ శేఖర్, మనోహర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అధికార నంది వాహనంపై వరసిద్ధుని వైభవం



**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానంలో గతనెల 27 వతేది బుధవారం నుంచి వైభవంగా జరుగుతున్న స్వామివారి వార్షికబ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి వివిధరకాల విద్యుత్ దీపాలు, పరిమళ పుష్పలతో అలంకరించిన అధికార నందివాహనంపై వరసిద్ధి వినాయక స్వామి ఉత్సవమూర్తులు ఊరేగుతూ భక్తులును అలరించాయి. శుక్రవారంతో నవదిన బ్రహ్మోత్సవాలు ముగిసిపోగా శనివారం నుంచి ప్రత్యేక ఉత్సవాలు ఆరంభమయ్యాయి. ఉదయం ఆలయవరుస ఉభయదార్లు అయిన కాణిపాకంకు చెందిన వళ్ళూర్ వంశస్థులు. ఉదయం స్వామి వారి మూలవిరాట్‌కు వివిధారకాల పరిమళ సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలు పంచామృతం పంచిపెట్టారు. ఆలయ గ్రామోత్సవం నిర్వ హించారు. ఉభయదార్లుగర్భాలయం, ఆంత్రాలయం, అర్ధ మండపం, ఆణి వేటి మండపం, సుభధమండపం వంటి ప్రదేశాలలో పరిమళ విదేశ పుష్పాలతో, మామిడి తోరణాలతో, అరటి బొద్దెలుతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. తరువాత రాత్రి వివిధారకాల పరిమళ పుష్పాలతో, రంగు రంగుల విద్యుత్ దీపాలతో దేదివ్య మానంగా అలంకరించిన అధికార నందివాహనంపై సిద్ధి బుద్ధి సమేత వరసిద్ధి వినాయకస్వామి వారి ఉత్సవమూర్తులను ఉంచి కాణిపాకం గ్రామ పురవీధులు గుండా మంగళవాయిద్యాలు నడుమ ఘనంగా ఊరేగిం చారు. అలాగే ఆలయ ఉభయదార్లు గ్రామోత్సవంలో కళాశాలను తీసుకొచ్చి స్వామివారి కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఆలయ ఈవో పెంచల కిషోర్ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో ఆలయ ఎఇఓ లు రవీంద్ర బాబు, ఎస్వీ కృష్ణారెడ్డి, హరిమాధవ రెడ్డి, ప్రసాద్, ధనపాల్, సూపరింటెండెంట్లు కోదండపాణి, వాసు, ప్రధాన అర్చకులు సోమశేఖర్, సహాయ అర్చకులు గణేష్ గురుకుల్, రాఘ వేంద్ర, ధర్మేశ్వర్ గురుకుల్, ఉన్నికృష్ణ, రవి, వేదపండితులు ఉభయ దార్లు వివిధ సూధురా ప్రాంతాల భక్తులు పాల్గొన్నారు.





# బంగారు తిరుచ్చిపై శ్రీనివాసులు విహారం

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** శ్రీనివాస మంగాపురంలో వెలసిన కళ్యాణ వేంకటేశ్వర స్వామి బంగారు తిరుచ్చి వాహనంపై శనివారం సాయంత్రం భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో ప్రధాన అర్చకులు బాలాజీ రంగాచార్యులు వేకువజామున స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపారు. అనంతరం నిత్యకట్ల కైంకర్యాలు ఆగమ శాస్త్రోక్తంగా నిర్వహించారు. 122 మంది దంపతులు కల్యాణోత్సవంలో పాల్గొనగా కనుల పండుగగా శ్రీవారి కల్యాణాన్ని చేశారు. సాయంత్రం స్వామి వారి ఉత్సవ విగ్రహాలను ఆస్థాన మండపం తీసుకొచ్చి అలంక రించి తిరుచ్చి వాహనంపై అధిష్టించారు. తిరుచ్చిపై శ్రీవారు ఉభయదేవేరులతో కలిసి మంగా పురం తిరువీధుల్లో విహరించిచారు. భక్తులు అనేకమంది స్వామివారిని దర్శించుకొని కర్పూర నీరాజనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో టిటిడి అధికారులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు చెప్పిన

# డాలర్స్ దివాకర్ రెడ్డి

**తిరుపతి, మేజర్‌న్యూస్:** ఎన్నో దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న తిరుపతి శెట్టిపల్లి భూముల సమస్య పరిష్కారించడానికి క్యాబినెట్ సమావేశం అజెండాలో ప్రవేశపెట్టి సమస్యను పరిష్కరించడానికి విశేషంగా కృషి చేసిన రాష్ట్ర విద్య, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ కు తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.



శనివారం విజయవాడలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. తుడా చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన 100 రోజుల్లో చేసిన అభివృద్ధి పనులను మంత్రికి తుడా చైర్మన్ వివరించడం జరిగింది. తుడా చైర్మన్‌ను మంత్రి లోకేష్ అభినందించారు. త్వరలో శెట్టిపల్లి లబ్ధిదారులకు పట్టాలను పంపిణీ చేసి లేఅవుట్ అభివృద్ధి చేసి వారికి అందజేయాలని మంత్రి దివాకర రెడ్డికి సూచించారు.

# అనంత పద్మనాభవ్రతం సందర్భంగా శాస్త్రోక్తంగా చక్రస్నానం

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలో అనంత పద్మనాభవ్రతం సందర్భంగా శనివారం ఉదయం శ్రీవారి పుష్కరిణిలో శాస్త్రోక్తంగా చక్రస్నానం నిర్వహించారు. అనంత పద్మనాభ వ్రతాన్ని ప్రతి ఏటా తిరుమలలో భాద్రపద శుక్లచతుర్దశి నిర్వహిస్తారు. శ్రీవారి ఆలయంలో ఉదయం పూజలు చేసిన తరువాత సుదర్శన చక్రత్తాళ్వారును ఆలయం నుండి ఊరేగింపుగా తీసుకెళ్లి వరాహస్వామి ఆలయం చెంత ఉన్న స్వామి పుష్కరిణిలో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంతో విశేషంగా అభిషేకం చేపట్టారు. అనంతరం చక్రస్నానం నిర్వహించారు. శ్రీ మహావిష్ణువు అనంతకోటి రూపాలలో కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీవేంకటేశ్వరస్వామి వారికి ఎంత





ప్రాశస్త్యం ఉందో అదేవిధంగా శయనమూర్తిగా అనంత పద్మనాభ స్వామికి అంతే వైశిష్ట్యం ఉంది. ప్రతి ఏటా ఈ పర్వదినాన దేశవ్యాప్తంగా ఉన్న 108 శ్రీవైష్ణవ దివ్యక్షేత్రాలలో అనంత పద్మనాభ వ్రతం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. తిరుమల 108 శ్రీ వైష్ణవ దివ్య దేశాలలో ప్రధానమైనది కావడంతో అనంతపద్మనాభ వ్రతాన్ని అర్చకులు ఆగమోక్తంగా నిర్వహించారు. తిరుమలలో శ్రీవారి బ్రహ్మోత్సవాలలో చివరిరోజున, వైకుంఠ ద్వాదశి, రథసప్తమి, ఆనంత పద్మనాభ వ్రతం పర్వదినాలలో మాత్రమే చక్రస్నానం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి, ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం, ఇతర అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

# క్రెడాయ్ ప్రాపర్టీ ఎక్స్‌పోకు విశేష స్పందన

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** డీబీఆర్ రోడ్డులోని శ్రీకన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన క్రెడాయ్ ప్రాపర్టీ ఎక్స్ పో ప్రదర్శనకు రెండవ రోజు శనివారం విశేష స్పందన లభించింది. ఈ ప్రదర్శనలో వివిధ కంపెనీల ఆధ్వర్యంలో 60 స్టాల్స్‌ను ఏర్పాటు చేసిన నిర్మాణ రంగ ఉత్పత్తులు, వివిధ రకాల సిమెంట్, స్టీల్, గృహోపకరణ వస్తువులు, బిల్డర్స్, రియల్ ఎస్టేట్ ప్లాట్స్ వంటి నిర్మాణానికి సంబంధించిన పరికరాలు ఒకే వేదికపై ప్రదర్శించడంతో అధికసంఖ్యలో ప్రజలు విచ్చేసి తిలకించడం కనిపించింది. ఈ క్రెడాయ్ ఎక్స్పో ఫోను తిరుపతి ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధుల బృందం శనివారం సందర్శించారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్




అధ్యక్షుడు మోమన్ కుమార్ రాజు మాట్లాడుతూ స్వంత ఇల్లు ప్రతి సామాన్యుడి కలలు సాకారం చేసుకునేందుకు ఈ క్రెడాయ్ ప్రాపర్టీ ఎక్స్‌ఫో ఎంతో దోహదపడుతుందని తెలిపారు. నిర్మాణ రంగ ఉత్పత్తులతో పాటు బిల్డర్సు, ఫైనాన్సియర్సు, గృహ నిర్మాణానికి కావాల్సిన వస్తు సామాగ్రి డీలర్లను ఒకే గొడుగు క్రింద ప్రదర్శన ఏర్పాటు చేసి ప్రజల ఆశలు సాకారానికి మార్గం సుగమం చేస్తున్న క్రెడాయ్ ప్రతినిధులు అభినందనీయులని కొనియాడారు. క్రెడాయ్ చైర్మన్ గోపినాథ్ మాట్లాడుతూ ఆదివారం ఉదయం 9 నుంచి రాత్రి 8 గంటల వరకు తమ క్రెడాయ్ ప్రాపర్టీ ఎక్స్‌పో ప్రదర్శన ఉంటుందని, ప్రజలందరూ విచ్చేసి తమ ప్రదర్శనను సందర్శించి సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు రాంప్రసాద్, రాజేష్ కుమార్, ప్రతినిధులు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి వాసుదేవన్, మల్లిశెట్టి రవి, సత్యనారాయన, బాలాజీ, కిరణ్, చక్రపాణి, వాకా ప్రసాద్, క్రీడాయ్ కోశాధికారి కె.హరికృష్ణ, ఉపాధ్యక్షుడు రాజేష్‌బాబు, కార్యదర్శి పి.నరసింహులు, సహాయ కార్యదర్శి పి.శ్రీనాథ్ రెడ్డి, వివిధ బ్యాంకులో ప్రతినిధులు, సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.


## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

**పూతలపట్టు నియోజకవర్గం :**
1.బంగారుపాళ్యం, 2.పూతలపట్టు

**కుప్పం నియోజకవర్గం :**
1. రామకుప్పం.

**పలమనేరు నియోజకవర్గం :**
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి

**గంగాధర నెల్లూరు నియోజకవర్గం :**
1.గంగాధర నెల్లూరు

| కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232 | ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116 |
|---|---|

## ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని కేఎం పురం పంచాయతీలో ఉన్న ఆదర్శ ప్రాథమిక పాఠశాల నందు సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జన్మదినాన్ని పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఎంఈఓ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు చలపతిరావు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు చక్కటి విద్యను అందిస్తారని తల్లిదండ్రులు గుర్తించాలని కోరారు. ఈ సందర్భంగా ఎంఇఓ ప్రధానోపాధ్యాయులు చలపతిరావు,ఉపాధ్యాయులు బాబు , తులసి ,రాణి జయసుధ.తులసి, ప్రకాష్ ,సిఆర్పి కార్తవ రాయన్ లను ఘనంగా సన్మానించారు.

## 10న ప్రభుత్వ ఐటిఐలో జాబ్ మేళా

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో ఉన్న ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ ఐటిఐ లో రాష్ట్ర నైపుణ్యం సంస్థ ఎంప్లాయ్మెంట్ ఎక్స్చేంజ్ సీడాప్ మరియు డిఆర్డిఏ సంయుక్తంగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని ఐటిఐ ప్రిన్సిపాల్ ఆనంద్ చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ జాబ్ మేళాకు 12 కంపెనీల నుంచి ప్రతినిధులు హాజరవుతారని కనీసం విద్యార్హత పదవ తరగతి ఇంటర్ ఐటిఐ మరియు డిగ్రీ పాస్ ఆర్ ఫెయిల్ అయిన విద్యార్థిని విద్యార్థులు 18 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల వయసుగల అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరు కావచ్చని ఆయన తెలిపారు. వివరాలకు 8142509017 సంప్రదించాలన్నారు.

## కోదండరాం స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ బొందు వీధిలో వెలసిన శ్రీ హనుమత్ లక్ష్మణ సీతా సమేత శ్రీ కోదండరామస్వామి ఆలయమునందు ఇవాళ శనివారం సందర్భంగా స్వామివారికి అభిషేకం మరియు అలంకరణ జరిగినది. ఆదివారం ఉదయం ఆలయంలో కేతు గ్రస్త చంద్రగ్రహణం సందర్భంగా కోదండరామస్వామి ఆలయంలో ఉదయం 10 గంటలకు రమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతము ఉదయాన్నే ప్రారంభమవుతుంది భక్తాదులందరూ ఆలయముకు వచ్చి స్వామివారి కార్యక్రమంలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు తీసుకొని స్వామివారి పాత్రలు కావాల్సిందిగా కోరుతున్నాం.

## నేడు వేణుగోపాల స్వామి ఆలయం మూత



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరంలో వెలసిన రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాల స్వామిఆలయంలో చంద్రగ్రహణం సందర్భంగా ఆలయం ఆదివారము చంద్ర గ్రహణం కారణంగా వేణుగోపాల స్వామి వారి ఆలయం మధ్యాహ్నం విరామ సమయం నుండి మూసివేయ జరుగుతుందని ఆలయ అధికారి సురేష్ కుమార్ ఒక ప్రకటన తెలిపారు . సోమవారం ఉదయం 06 గంటలకు యధాతథంగా భక్తుల దర్శనార్థం శ్రీ వేణుగోపాల స్వామి వారి ఆలయం తీయడం జరుగుతుందన్నారు.

## ప్రధాన మంత్రి మోదీ మౌనం దేశానికే ప్రమాదకరం



**సూళ్లూరుపేట, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పురపాలక సంఘం ఆర్ట్ సి బస్టాండ్ వద్ద ఉన్న డాక్టర్ బి ఆర్. అంబెద్కర్ విగ్రహం వద్ద వామ పక్షాల ఆధ్వర్యంలో శనివారం అమెరికా , భారతదేశం దిగుమతులపై విదిస్తున్న 50% సుంకాలను వ్యతిరేకిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏ ఐ టియుసి. కార్యదర్శి నాగేంద్రబాబు మాట్లాడుతూ అమెరికా పన్నులు అయిన ఆక్వా. టెక్స్టైల్. రంగాలను దెబ్బతీస్తున్నాయని తెలిసిన భారత ప్రభుత్వం ప్రధాని మంత్రి మోడి మౌనం వహించడం వలన దేశానికే ప్రమాద కరమని అన్నారు. జీఎస్టీ తగ్గింపుపై భారత ప్రభుత్వం యొక్క ద్వంద్వ వైఖరిని తప్పుపడుతూ అమెరికా. విధి విధానాలకు బహిరంగంగా గాని లేదా వ్యతిరేకంగా నిలవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రియాజ్, వామపక్ష నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం



**శ్రీకాళహస్తి రూరల్, మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయులు దినోత్సవం సందర్భంగా శ్రీకాళహస్తి మండలం వేడ గ్రామంలో చిన్నమిట్ట కండ్రిగ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను శ్రీ సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి సేవా సమితి సభ్యులు చెంగయ్య, తారకరామయ్య, మునిరెడ్డి, బచ్చు యశ్వంత్ మరియు లలితమ్మ, చెంచులక్ష్మి... మొదలైన వాళ్ళు పాల్గొన్నారు. సన్మాన అనంతరం పిల్లలకు స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా సత్య సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు వృత్తి యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. తల్లి, తండ్రి, దైవం తర్వాత గురువే మొదటి స్థానంలో ఉంటారని తెలిపారు. ప్రతి ఒక్కరు గురువుల్ని గౌరవించాలని సూచించారు.

## కంగుంది ఉన్నత పాఠశాలకు ఆర్ఓ వాటర్ ప్యూరిఫైయర్లు వితరణ



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మండల పరిధిలోని కంగుంది ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ కుప్పం వారియర్స్ అధ్యక్షతన బీసీఎన్ ట్రస్ట్ వారి సహకారంతో కంగుంది ఉన్నత పాఠశాలకి, దండికుప్పం సాంఘీక సంక్షేమ వసతి గృహానికి, రామకుప్పం సాంఘిక సంక్షేమ వసతి గృహానికి ఆర్ ఓ వాటర్ ప్యూరిఫైయర్లు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో బిసిఎన్ విద్యా సంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ సునీల్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు అవసరమున్న వస్తువులు అందజేయడం అన్నది దానం చేయడం కాదు అది తనకు ఒక బాధ్యత అని అన్నారు. సమాజం పట్ల ప్రతి విద్యార్థి బాధ్యతగా ఉండాలని ఆయన సూచించారు. లయన్స్ క్లబ్ అడ్వైసర్ మహేష్ మాట్లాడుతూ ఫ్లోరైడ్ వాటర్ తాగడం వలన ఎముకల పటిష్టత కోల్పోతామని తద్వారా శారీరక మానసిక వ్యాధులు వస్తాయని తెలుపుతూ మంచి శుభ్రపరచిన నీరు తాగడం వల్ల శరీరానికి అవసరమైన పోషకాలు అందుతాయని తెలిపారు. స్కూల్ హెడ్ మాస్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థుల అవసరాలను తెలుసుకొని వితరణ ఇస్తున్నటువంటి డా. సునీల్ రాజ్ ను అభినందించారు. ఈ కార్యక్రమానికి ఎస్ ఎం సి చైర్మన్ వెంకటేష్, లయన్స్ క్లబ్ కోశాధికారి లెనిన్ , సభ్యులు సెంథిల్ కుమార్, డా . వరదరాజులు, జయరాం నాయుడు, ఉపాధ్యాయులు మనోహర్, వెంకటరమణ, లావణ్య , భవాని, వాణి, రామకుప్పం దండికుప్పం సాంఘిక సంక్షేమ వసతి గృహ వార్డెన్లు సుధాకర్, దామోదర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు : జడ్పీటీసీ

**- ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు**



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్ :** సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని మండల జడ్పీటీసీ సభ్యురాలు నన్నం ప్రిస్కిల్లా అన్నారు. మండలంలోని స్థానిక ఎంపిడిఓ కార్యాలయం నందు మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పీటీసీ సభ్యురాలు నన్నం ప్రిస్కిల్లా హాజరయ్యారు. అక్కడ ఏర్పాటు చేసిన డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి జయంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అంటే ఎంతో గౌరవప్రదమైందని, విలువలతో కూడుకున్నదని ,ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు అందించాలన్నారు. అదేవిదంగా మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను అందుకున్న ఉపాధ్యాయులను వారు ఘనంగా వారు సన్మానించారు. ఇందులో భాగంగా మండల పరిషత్ ఫౌండేషన్ పాఠశాల ముమ్మారెడ్డి గుంట నందు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న టి. విజయ్‌కుమార్,మండల పరిషత్ ఫౌండేషన్ పాఠశాల అర్ధమాల నందు ఉపాధ్యాయులు గా విదులు నిర్వహిస్తున్న పిచ్చుక సుధీర్,మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల చెంబేడు నందు ఉపాధ్యాయురాలు గా విధులు నిర్వహిస్తున్న ఓ జగదాంబ, మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల పుల్లూరు నందు ఉపాధ్యాయులు గా విధులు నిర్వహిస్తున్న బి. జగన్నాథ్,మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల కలవకూరు నందు ఉపాధ్యారాలు గా విధులు నిర్వహిస్తున్న బి. మాధవి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి మెమెంటో ఇచ్చి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిడిఓ ప్రమీరాణి,బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎద్దల నరేంద్ర రెడ్డి,మండల టీడీపీ అధ్యక్షులు సంచి కృష్ణయ్య, జనసేన మండల అధ్యక్షులు మల్లాం విజయ్,స్వర్ణముఖి ఆనికట్ట ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ దామెర ప్రసాద్ నాయుడు,నాయుడుపేట ఏఎంసి మాజీ ఉపాధ్యక్షులు పునబాక పోలయ్య బిజెపి మాజీ మండల అధ్యక్షులు గోగుతొట్టు మురళి, టీడీపీ సీనియర్ నాయకులు మల్లి రెడ్డి ఉపాధ్యాయులు రాయపాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ అంబాసిడర్ కార్మికులకు పెండింగ్లో ఉన్న జీతాలు విడుదల చేయాలి

**నగరి, మేజర్ న్యూస్:** విజయపురం ఎంపీడీవో కార్యాలయం దగ్గర మండలంలో పనిచేయు గ్రీన్ అంబాసిడర్ కార్మికులు పెండింగ్ జీతాలు ఇవ్వాలని కోరుతూ ఆ యానియన్ మండల అధ్యక్షుడు రవి అధ్యక్షతన ఎంపీడీవో కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన గ్రీన్ అంబాసిడర్ కార్మికుల సమస్యలు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది. కార్మికుల పంచాయతీల్లో పారిశుద్ధ పనులు చేస్తున్నప్పటికీ గ్రామస్తులు ఆరోగ్య పరంగా కాపాడుకుంటూ పనులు



చేస్తున్నప్పటికీ ప్రతి నెల ఇచ్చే 6000 వేతనాన్ని కూడా పూర్తిస్థాయిలో చెల్లించలేదు ఒక్కొక్క కార్మికుడికి 10 నుంచి 18 నెలల వేతనాలు పెండింగ్లో ఉన్నాయి ప్రభుత్వం మరియు ప్రభుత్వ అధికారులు కార్మికులకు జీతాలు ఇప్పించడం లో నిర్లక్ష్యం వహిస్తున్నారు. జీతాలు ఇవ్వకపోతే ఆ కుటుంబాలు ఏం తిని బతకాలని వాళ్ళ పిల్లల్ని ఏ విధంగా చదివించుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు, అనంతరం విజయ పురం ఎంపీడీవోకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న వేతనాలు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం 15వ ఫైనాన్స్ నిధులు వచ్చిన లేక జనరల్ పండు నిధులు వచ్చిన వెంటనే మొదట కార్మికుల వేతనాలు చెల్లించి తరువాత ఇతర పంచాయతీ పనులకు వాడుకుంటామని కావున కచ్చితంగా జీతాలు చెల్లించే విధంగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య , గ్రీన్ అంబాసిడర్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు యేసు పాదం ఏఐటియుసి మండల నాయకులు ముత్తు, రవి, గ్రీన్ అంబాసిడర్ మండల నాయకులు రవి రాజేంద్రన్ కార్మికులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయురాలని సన్మానించిన మండల విద్యాశాఖ అధికారి

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని పాదిరి కుప్పం పంచాయతీలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ప్రధానోపాధ్యాయురాలు ద్రాక్షాయని అధ్యక్షతన ఘనంగా జరిగాయి.. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యా శాఖాధికారి విజయకుమార్ మాట్లాడుతూ వృత్తులన్నింటిలోకి ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనదని ,దేశ భవిష్యత్తు తరగతి గదిలో రూపుదిద్దుకుంటుందని అన్నారు. మరియు ప్రధానోపాధ్యాయురాలు ద్రాక్షాయణి ఇదే పాఠశాలలో చదివి ఇదే పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహించడం అదృష్టం అన్నారు అంతేకాకుండా తమ ఇద్దరి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించి ఉపాధ్యాయులకు, గ్రామస్తులకు ఆదర్శంగా నిలిచిందన్నారు. పాఠశాల పూర్వపు విద్యార్థి పొన్ను స్వామి, ప్రధానోపాధ్యాయురాలు ద్రాక్షాయని సేవలు, ఆదర్శభావాలను కొనియాడుతూ ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా



ప్రధానోపాధ్యాయురాలు ద్రాక్షాయిని మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయుల క్రమశిక్షణను, సమయ పాలనను ఆదర్శంగా తీసుకుని కష్టపడి చదివి పట్టుదలతో కృషిచేసి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగినది.

## తొగట వీర క్షత్రియ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వినతి



**తిరుపతి మేజర్ న్యూస్:** తిరుపతి తొగట తిరుపతి జిల్లాధ్యక్షుడు విజయవాడలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళగిరి AP EWID కార్పొరేషన్ చైర్మన్ ఎస్ రాజశేఖర్ ఏపీఎస్సీ ఆర్టీసీ చైర్మన్ కొనాకల నారాయణ మంగళగిరి కార్యాలయంలో తొగట రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందజేశారు తొగటవీర క్షత్రియ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, తిరుపతిలో రెండు ఎకరాల స్థలం కమ్యూనిటీ సోషల్ వెల్ఫేర్ కోసం ఏర్పాటు చేయాలని రాష్ట్రములో ఉన్నటువంటి చేనేత వస్త్రాలను అభివృద్ధి చేయాలని ముఖ్యులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మిశెట్టి కృష్ణమూర్తి గుంటూరు జిల్లా అధ్యక్షులు అనంత మల్లికార్జున తిరుపతి జిల్లా అధ్యక్షులు మందపల్లి బాబు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు భోజనపు వెంకటనారాయణ చిత్తూరు జిల్లా అధ్యక్షులు పురం మల్లయ్య రాయలసీమ అధ్యక్షులు బొమ్మల వెంకటరత్నం మరియు అన్ని జిల్లాల అధ్యక్షులు అన్ని జిల్లాల నుంచి ముఖ్యులు సుమారు 60 మంది హాజరై అర్జీ సమర్పించడం అయినది సంఘ నాయకులు పాల్గొన్నారు.

## గురువులను సన్మానించిన శ్రీకాళహస్తి సుజుకి షోరూం యాజమాన్యం



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం సుజుకి షోరూం యాజమాన్యం ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులకు సన్మానం చేయడం జరిగింది. ఉపాధ్యాయులు ఎన్ చంద్రశేఖర్ బాబు జి శ్రీనివాసులు, వై సుబ్రహ్మణ్యం లకు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాడేటి రవి, జనమాల గురవయ్య, రొద్ద గోపి, పాడేటి శివ, ధనంజయులు, కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులను ఆశ్రయించిన ప్రేమ జంట



చిల్లకూరు, మేజర్ న్యూస్: తల్లిదండ్రుల నుంచి ప్రాణహాని ఉందని మేజర్లంటూ పోలీసులను ఆశ్రయించిన ప్రేమ జంట ఉదంతం వెలుగుచూసింది. చిల్లకూరు మండలం మర్లమిట్ట (ఎగువరాజుపాళెం) గ్రామానికి చెందిన యువకుడు తొండమనాడు మండలంకు చెందిన యువతి ప్రేమించుకున్నట్లు పోలీసులు తెలిపారు. కులాంతర వివాహమని తల్లిదండ్రులు వాళ్ళ ప్రేమను నిరాకరించడంతో పెళ్లి చేసుకుని పోలీసు స్టేషన్ కు వచ్చినట్లు తెలిపారు. ఇరు కుటుంబాలను పిలిచి మాట్లాడనున్నట్లు తెలిపారు.

## మిథున్ రెడ్డి కి బెయిల్ రావడంపై వైసిపి నాయకుల సంబరాలు



**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి కి ఏసిబి కోర్టు మధ్యంతర బెయిల్ ఇచ్చిన సందర్భంగా చౌడేపల్లి వైకాపా నాయకులు మండల అధ్యక్షుడు నాగభూషణ రెడ్డి ఆధ్వర్యంలో బాణసంచా స్వీట్ పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బస్టాండ్ నడిబొడ్డున బాణసంచా పేల్చి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి వారు మాట్లాడుతూ ప్రస్తుతం మధ్యంతర బెయిల్ వచ్చినదని, త్వరలో పూర్తిస్థాయిలో బెయిల్ వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దామోదర్ రాజు, వైస్ ఎంపిపీ సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపిపీ లక్ష్మినమ్మ, ఎంపీటీసీ తొండ శ్రీరాములు, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు రవి చంద్రారెడ్డి,సర్పంచ్ సంఘ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, సర్పంచ్లు శంషీర్ భాషా, ఓబుల్ రెడ్డి, రఘురామిరెడ్డి, సరస్వతమ్మ, భాగ్యవతి, మల్లీశ్వరి, నాయకులు పరికిదొన బాబు, హరినాథ్, సాధిక్ భాష, రఫీ, చెంగారెడ్డి, హనుమంత్ రెడ్డి, సిమెంట్ మోహన్ బాబు, రెడ్డెప్పరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి ఎంజీఎం పేరెంట్స్ డే



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణం లోని ఎంజీఎం ఇన్స్టిట్యూషన్స్ లో ఘనంగా గ్రాండ్ పేరెంట్స్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం సంస్థల చైర్మన్ గుడ్లూరు మల్లికార్జున నాయుడు, వారి మనవడు, మనవరాలుతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమానికి విచ్చేసిన తాతయ్యలు, నానమ్మలు, అమ్మమ్మలు వాళ్ళ మనవళ్ళు, మనవరాళ్లకు వారి చేతులు మీదుగా భోజనం తినిపించి అనంతరం ఈ కార్యక్రమంలో సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా గ్రాండ్ పేరెంట్స్ వేషధారణలో వచ్చి పాటల పోటీలతో ఎంతో సరదాగా ఎంజీఎం క్యాంపస్ లో సందడి చేశారు. గ్రాండ్ పేరెంట్స్ కు ఆటలు పోటీలు నిర్వహించి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ డాక్టర్ గుడ్లూరు మయూర్ మాట్లాడుతూ గ్రాండ్ పేరెంట్స్ మన పునాదులు, మన బలం అని వారి యొక్క విశిష్టతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ డాక్టర్ గుడ్లూరు మయూర్, కాలేజీ ప్రిన్సిపాల్ సుబ్బరత్నం, ఎంజీఎం స్కూల్ హెడ్మాస్టర్ మునిరత్నం నాయుడు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

# రోటరీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

**గూడూరు, మేజర్ న్యూస్:** గూడూరు పట్టణంలోని డి.ఎన్.ఆర్ కమ్యూనిటీ హాల్లో రోటరీ వెస్ట్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎం.కె రవీంద్ర, వేద రవీంద్ర ల అధికారిక పర్యటనల్లో భాగంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా బుస్సారెడ్డి కుంతలమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహకారంతో మహిళలకు కుట్టు మిషన్లను అందజేశారు. ఈ కార్యక్రమానికి దాతగా రొటేరియన్ బి శ్రీకాంత్ రెడ్డి వ్యవహరించారు. అలాగే డాక్టర్ శ్రీలక్ష్మి పీఎం రావు దంపతుల దాతృత్వంతో హాకీ లో గెలుపొందిన క్రీడాకారులకు నగదు ప్రోత్సాహాలు, హాకీ క్రీడాకారులకు పౌష్టికాహార వితరణ, నెలబల్లి సిద్ధారెడ్డి రాతృత్వంతో చిల్లకూరు హైస్కూల్లో విద్యార్థులకు క్రీడ సామాగ్రిని అందజేసి,గురుపూజోత్సవం సందర్భంగా పలువురు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డిస్ట్రిక్ గవర్నర్ ఎంకే రవీంద్ర మాట్లాడుతూ రోటరీ వెస్ట్ క్లబ్ సేవలు అభినందనీయమన్నారు. నిత్యం పేదలకు ఉచిత విద్య, వైద్యం అందించడమే కాకుండా క్రీడలను ప్రోత్సహించి, వారికి నెల నెల పౌష్టికాహారాన్ని అందించి, ప్రోత్సాహ నగదు అందించడం గొప్ప విషయమని, మున్ముందు



మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని తెలియజేశారు. అనంతరం దాతలను వారు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నర్ రామకృష్ణ స్వరూప్, క్లబ్ ప్రెసిడెంట్ డి.విజయభాస్కర్ రెడ్డి, కార్యదర్శి కె. రాఘవ రెడ్డి, జోనల్ ట్రైనర్ వాసు గౌడ్, పిడిజి మునిగిరేష్, సీనియర్ రొటేరియన్స్ ఎల్లసిరి గోపాల్ రెడ్డి, శ్రీ కంటి రామ్మోహనరావు నాసిన నాగులు, సనత్ రెడ్డి, బండి ధనుంజయ రెడ్డి, తాళ్లూరి శ్రీనివాసులు, కోదండరామయ్య తదితరులు పాల్గొన్నారు.

# మండల విద్యాశాఖ కార్యాలయంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**చౌడేపల్లి రూరల్ మేజర్ న్యూస్:** మండల విద్యా వనరుల కేంద్రం వద్ద ఉపాధ్యాయ దినోత్సవాన్ని మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి కేశవ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల్లో అభ్యసనా సామర్థ్యాలను పెంపొందించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, విద్యా ప్రమాణాలలో మండలాన్ని ప్రథమ స్థానంలో నిలపాలని ఉపాధ్యాయులను కోరారు. ఎం.ఈ.ఓ 2 తిరుమలమ్మ మాట్లాడుతూ మండలంలో ప్రతి ఉపాధ్యాయులు చాలా చక్కగా పనిచేస్తూ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలియజేస్తూ అందరిని అభినందించారు. మండల యుటీయూ అధ్యక్షులు లింగమూర్తి యాదవ్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తికి ఎంతో కీర్తి ప్రతిష్టలు తెచ్చి దేశానికి ఉపరాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా పనిచేసిన సర్వేపల్లి రాధాకృష్ణన్ ని ఆదర్శంగా తీసుకొని, ప్రతి ఒక్కరూ విద్యాభివృద్ధికి కృషి చేయాలన్నారు. యుటియఫ్ అధ్యక్షులు సహదేవయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశించిన ప్రతి పనిని సకాలంలో పూర్తిచేసి రిపోర్టులను మండలానికి, జిల్లాకు పంపి మన మండలం యొక్క ప్రతిష్టను పెంచాలని కోరారు. సి.పిఎస్ అధ్యక్షులు వసంత మాట్లాడుతూ మండలంలో మహిళా ఉపాధ్యాయులందరూ బాలికల విద్యాభివృద్ధికి కృషి చేయాలని, ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు సహాయ సహకారాలు అందించి వారి విద్యభివృద్ధికి కృషి చేయాలని కోరడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా ఉత్తమ ఎం.ఈ.ఓ గా ఎన్నికైన తిరుపల్లమ్మ ని, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సురేష్ ని, మండల సీనియర్ ఉపాధ్యాయులు బి ఎన్ ప్రకాష్ ని, పుష్పలత ని, కృష్ణారెడ్డిని, మండల ఉపాధ్యాయుల తరపున ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ నాయకులు ఏవి సుబ్రహ్మణ్యం, సుధాకర్ నాయుడు, జగన్మోహన్ రెడ్డి, బాబు రమేష్, ఆంజనేయులు, మురళి, తులసి నాగరాజ, రామకృష్ణ, ఎం ఆర్ సి సిబ్బంది, మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





# మినీ గురుకులంలో ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు

**గూడూరు, మేజర్‌న్యూస్:** రెండవపట్టణం లోని ఎపిటీడబ్ల్యూఆర్ మినీ గురుకులం నందు ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయునులకు క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేయడంతోపాటు విద్యార్థునులకు పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఉపాధ్యాయ దినోత్సవంను పురస్కరించుకొని రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఎ వెంకటేశ్వర్లుని ముఖ్య అతిథి శ్రీకృష్ణ సేవా సమితి అధ్యక్షులు డాక్టర్ బండి శ్యామ్ సుందరరావు(మయూరి శ్యామ్ యాదవ్), హెడ్మాస్టర్ మేరీ ప్రియత, ఉపాధ్యాయునులు ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా, శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ సమ సమాజ స్థాపన ఒక్క ఉపాధ్యాయ వృత్తి ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని, ఎందుకంటే విద్యార్థులను ప్రయోజకులను చేసి ఉన్నతమైన స్థానంలో నిలబెట్టడం ద్వారా దేశాభివృద్ధికి నాంది పలుకుతుందని అన్నారు. శ్రీకృష్ణ సేవా సమితి దాతృత్వంతో ఉపాధ్యాయునులకు ఆటలు




పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేసి ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను నిర్వహించిన తదుపరి సెప్టెంబర్ నెలలో జన్మించిన 13 మంది విద్యార్థునులకు పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమాజంలో మీ తల్లిదండ్రులకి గౌరవం పెరగాలంటే మీరు ఇష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి రావాలని ఆకాంక్షించారు. హెడ్మాస్టర్ మేరీ ప్రియత మాట్లాడుతూ మీరందరూ భవిష్యత్తులో ఉన్న స్థాయికి వచ్చినప్పుడే గురువులుగా మాకు ఆనందం అని అందుకే మీరందరూ ఇప్పటినుంచే ఇష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మేరీ ప్రియత, మయూరి శ్యామ్ యాదవ్, సన్మాన గ్రహీత ఎ వెంకటేశ్వర్లు సతీమణి లావణ్య, ఉపాధ్యాయునులు లలిత, పద్మావతి, చంద్ర, లావణ్య నాగూరమ్మ, అంకమ్మ, వనమ్మ కల్పన, రమణమ్మ, విద్యార్థునులు పాల్గొన్నారు.

# శ్రీసిటీని సందర్శించిన చెన్నై ఏంజిల్స్ ప్రతినిధులు




**సత్యవేడు, మేజర్ న్యూస్:** చెన్నై ఏంజిల్స్ సంస్థకు చెందిన 19 మంది సభ్యుల ప్రతినిధి బృందం శుక్రవారం రెండు రోజుల పర్యటనలో భాగంగా శ్రీసిటీని సందర్శించింది. కె.మహాలింగం నేతృత్వంలోని బృంద సభ్యులకు శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి వారికి సాదర స్వాగతం పలికి, శ్రీసిటీ ప్రపంచశ్రేణి మౌలిక సదుపాయాలు, వ్యాపార అనుకూలమైన పర్యావరణ వ్యవస్థ గురించి వివరించారు. 2009 లో ఏర్పాటైన చెన్నై ఏంజిల్స్ సంస్థ, స్టార్టప్‌లను ప్రోత్సహించడం, వాటి వృద్ధిని వేగవంతం చేయడంలో అపార వ్యాపార చతురత, అనుభవం, నెట్‌వర్క్ కలిగివుంది. ఈ సందర్శన పట్ల సంతోషం వ్యక్తం చేసిన డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, వీరి ఆలోచనలను పంచుకోవడం ద్వారా శ్రీసిటీ భవిష్యత్తు వ్యూహాత్మక రోడ్‌మ్యాప్ ను మెరుపరిచేందుకు ఉపయోగపడుతుందన్నారు. పర్యటనలో భాగంగా, ప్రతినిధి బృందం ఇదే సమయంలో శ్రీసిటీ సందర్శనలో వున్న విఎస్ఎన్ఎల్ మాజీ చైర్మన్, పద్మశ్రీ డాక్టర్ టి.హెచ్.హనుమాన్ చౌదరితో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. టెలికాం రంగంలో అపార అనుభవం కలిగిన చౌదరి, ఆయన అనుభవాలను, పలు సాంకేతిక అంశాలను వారితో పంచుకున్నారు. సాంకేతిక పురోగతిని సాంస్కృతిక విలువలతో సమలేఖనం చేయడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, భారత్‌ను విశ్వగురువుగా మార్చాలనే తన దార్శనికతను కూడా ఆయన వివరించారు. అలాగే శ్రీసిటీ ఎండీ, ఇతర అధికారులతో సమావేశమైన చెన్నై ఏంజెల్స్ ప్రతినిధి బృందం, శ్రీసిటీ కార్యకలాపాలు, పెట్టుబడి సామర్థ్యం, వ్యాపార అవకాశాలపై లోతైన అవగాహన పొందారు. డైకిన్, ఇసుజు, కోల్గేట్, ఎప్యాక్, ఎవర్‌వోల్ట్ తదితర ప్రముఖ కంపెనీలను సందర్శించారు. రెండవ రోజు పర్యటనలో శనివారం శ్రీసిటీ పరిసరాలతో పాటు సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్), నేలపట్టు పక్షుల సంరక్షణ కేంద్రాలకు విహారయాత్ర చేశారు.

## ఘనంగా నెలవల రాజేష్ జన్మదిన వేడుకలు

### ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ



**నాయుడుపేట, మేజర్ న్యూస్:** ఉమ్మడి నెల్లూరు జిల్లా నాయుడుపేట లోని టిడిపి కార్యాలయంలో టిడిపి యువ నాయకులు నెలవల రాజేష్ జన్మది న వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ జన్మ దిన వేడుకల్లో సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ పాల్గొని ఆమె సోదరుడైన రాజేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ కేక్ ను రాజేష్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. నియోజకవర్గ పరిధిలోని ఆయా ప్రాంతాల నుంచి వచ్చిన టిడిపి నాయకులు కార్యకర్తలు, పలువురు అధికారులు రాజేష్ ను పూలమాలలతో శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా టిడిపి కార్యాలయం సందడి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ, జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ ఉయ్యాల ప్రవీణ్, నాయకులు అశోక్ రెడ్డి, సంచి కృష్ణయ్య, పసల గంగా ప్రసాద్, చక్రపాణి, ముత్యాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో యువతిపై దాడి

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని మరి మాకులపల్లి పంచాయతీ కొత్తపల్లి గ్రామానికి చెందిన మురళి భార్య గౌరీ (39 ) ఇంటిదగ్గర శనివారం ఆవులకు మేత వేస్తుంటే తన భర్త అన్న అయినా శ్రీనివాసులు ఆమెను నడుముపై తన్నడంతో కింద పడిపోవడంతో నడుముకు తీవ్ర గాయమై యిందని కుటుంబ సభ్యులు తనను పుంగునూరు ఏరియా ఆసుపత్రికి తరలించారని శ్రీనివాసులు వల్ల ప్రాణహాని ఉందని పోలీసు వారు నాకు న్యాయం చేయాలని బాధితురాలు విలేకరితో వాపోయింది.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలపై దృష్టి సారించాలి

### చార్టెడ్ అకౌంటెంట్ గుణశేఖర్

**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్.** విద్యార్థులు ఉన్నత లక్షల పై దృష్టి సారించాలని చార్టెడ్ అకౌంటెంట్ గుణశేఖర్ తెలిపారు. శనివారం నగరం లోని స్థానిక ఇరువారం నందు గల బాల త్రిపుర సుందరి కళ్యాణ మండపం లో రుక్మిణి కృష్ణ స్వామి జూనియర్ కళాశాల 19వ ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని కళాశాల యాజ మాన్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చార్టెడ్ అకౌంటెంట్ గుణశేఖర్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యా ర్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థి దశ అత్యంత కీలకమైనదని విద్యార్థులు విద్యాభ్యాస సమయంలో ఇతర అంశాలపై దృష్టి సారించకుండా విద్య పైనే ప్రత్యేక దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ బాబు మాట్లా డుతూ గత విద్యా సంవత్సరంలో ఇంటర్ లో అత్యధిక మార్కులు సాధించి జాతీయ స్థాయిలో ఎస్సీ బాలికల విభాగంలో మొదటి స్థానం పొంది, న్యూ ఢిల్లీ లోని అంబేద్కర్ ఫౌండేషన్ ద్వారా అరవై వేల నగదు ప్రశంసా పత్రాన్ని సాధించడం కళాశాలకు గర్వకారణం అన్నారు. 2024-25 వ విద్యా సంవత్సరంలో ఇంటర్ మొదటి. రెండవ ఫలితాలల అతు త్తమ ఫలితాలను కనబరిచిన విద్యార్థులకు ఉత్తమ బహుమతులు అందించడం జరి గిందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ బద్రి నారాయణ, సీనాయర్ లెక్జరర్ శ్రీరాములు రెడ్డి, కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.





### ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**చంద్రగిరి, మేజర్ న్యూస్:** చంద్రగిరి మండలం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో చంద్రగిరి మండల విద్యాశాఖ తరఫున ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఇద్దరు మండల విద్యాశాఖ అధికారులు క్లస్టర్ హెడ్మాస్టర్ శారదా మరియు మండలంలోని అందరూ ఉపాధ్యాయులు హాజరైనారు. ఈ కార్యక్రమంలో సర్వేపల్లి రాధాకృష్ణ దేశంలోని విద్యా వ్యవస్థకు చేసిన సేవలను మరియు దేశానికి చేసిన సేవలను గురించి వక్తలు మాట్లాడడం జరిగింది. మండలంలో 12 మంది ఉపాధ్యాయులను సన్మానం చేయడం జరిగింది. అంతేగాక జిల్లాస్థాయి సన్మాన గ్రహీతలైన రామిరెడ్డి, వెంకటనాగులు, మురుగయ్య, శైలజ లకు మరియు మండల విద్యాశాఖ అధికారులు లలిత కుమారి, భాస్కర్ బాబులకు కూడా ఈ సందర్భంగా సన్మానం చేయడం జరిగింది.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**పుంగనూరు, మేజర్ న్యూస్:** లయన్స్ క్లబ్ ఆఫ్ పుంగనూరు నోబుల్ వారి ఆధ్వర్యంలో శనివారంజిల్లా ప్రభుత్వ బాలికల ఉన్న త పాఠశాల నందు దాదాపుగా 30 మంది ఉపాధ్యాయుల కు టీచర్స్ డే ని పురస్కరించుకొని ఘనంగా సన్మానం చేయడం జరి గింది. ఈ కార్యక్రమంలో ఉత్తమ సేవ పురస్కారం రాష్ట్ర ప్రభు త్వం నుంచి పొందినటువంటి హెచ్.ఎం.కె.రుద్రాణి ని అభినం దిస్తూ లయన్స్ క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు. అదేవిధంగా జిల్లా ప్రభుత్వ బాలికలు ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ ఉన్నటు వంటి 30 మంది ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి అభినం దించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు లయన్ త్రిమూర్తి రెడ్డి, లయన్ మహేందర్ రావు, లయన్ కేశవరెడ్డి ,లయన్ అమరావతి సురేష్, బాలాజీ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## చెక్ డ్యామ్ ల మరమ్మత్తులకు భూమి పూజ

**శాంతిపురం మేజర్‌న్యూస్:** అభివృద్ధి ప్రదాత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో కుప్పం నియోజకవర్గంలో గల పాలారు నదిపైన దాదాపు 65 కోట్ల రూపాయల ఖర్చుతో 21 చెక్ డ్యామ్ ల మరమ్మత్తులకు చేయనున్నట్టు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తెలిపారు. చెక్ డ్యామ్ మరమత్తులు నిమిత్తం శనివారం శాంతిపురం మండలం వద్ద భూమి పూజా కార్యక్రమం చేసి పనులు ప్రారంభించడం జరిగింది. కుప్పం నియోజకవర్గంలో అన్ని చెరువులను నింపే చర్యలో భాగంగానే చెక్ డ్యాములను మరమ్మతులు చేసి ప్రతిష్ట చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి ఎస్ మునిరత్నం, టిటిడి బోర్డు నెంబర్ వైద్యం శాంతారం, మండల పార్టీ అధ్యక్షుడు విశ్వనాథ్ నాయుడు, మాజీ వైసీపీ ఉదయ్ కుమార్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు ,విజయరామిరెడ్డి, సింగల్ విండో చైర్మన్ గోపాల్ పివి నాగరాజు ,చంద్ర,పలువురు డైరెక్టర్లు అనసూయ బసవరాజ్ శ్యామల మరియు నాయకులు, విజయ్ అధికారులు పాల్గొన్నారు.



# సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

### - ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకల్లో హెచ్‌ఎం విమల



**సత్యవేడు, మేజర్ న్యూస్:** సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమైనదని తిరుపతి జిల్లా సత్యవేడు మండలం మదనంబేడు జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విమల గుర్తు చేశారు. శనివారం పాఠశాల హెచ్‌ఎం విమల ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులే నడుము బిగించి ఉపాధ్యాయుల దినోత్సవం జరిపారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం విమల మాట్లాడుతూ ప్రధానంగా పౌరులను సన్మార్గంలో నడిపించాల్సిన బాధ్యత టీచర్లపై ఉందన్నారు. అందువల్ల ఉపాధ్యాయులే మార్గదర్శక మారి విద్యార్థుల ఎదుగుదలకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. చిన్నప్పుడు ఉపాధ్యాయులు చెప్పిన విద్యాబుద్ధులే ప్రతి ఒక్కరి జీవితాన్ని సక్రమంగా తీర్చిదిద్దేవీ అన్నారు. మొట్టమొదటిసారిగా 1962లో ఉపాధ్యాయుల దినోత్సవం జరుపుకున్నామన్నారు. భారతరత్న గ్రహీత,మొదటి ఉపరాష్ట్రపతి, ఉపాధ్యాయుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మించిన 1888న సెప్టెంబర్ 5న టీచర్స్ డేను జరుపుకుంటున్నటు ఆమె వివరించారు. తదనంతరం టీచర్స్ డే ను పురస్కరించుకొని హెచ్‌ఎం విమల, ఉపాధ్యాయులు సౌజన్యలత,భాస్కరన్, జయచంద్రుడు,నరేష్ కుమార్,సుష్మ ఆనంద ప్రియ, అమర్నాథ్ రెడ్డి తదితర ఉపాధ్యాయులకు విద్యార్థుల బృందం సాలువ కప్పి ఘనంగా సన్మానించి పండ్లు అందించారు. ఈ క్రమంలోనే ఉపాధ్యాయులకు మెమెంటో, ప్లేట్లు బహుకరించారు.

## జీవధార ఫౌండేషన్ సేవా సంస్థ ప్రారంభోత్సవానికి డీఎస్పీకి ఆహ్వానం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** గంగవరం మండలంలోని మన్న నాయన పల్లి గ్రామానికి చెందిన డాక్టర్ జనార్దన్ కృష్ణమ్మ గారి జీవధార ఫౌండేషన్ సేవా సంస్థను ప్రారంభించడానికి అక్టోబర్ 2వ తేదీన పలమనేరు డీఎస్పీ డి.ప్రభాకర్‌ను ఆహ్వానించడం జరిగిందన్నారు. అనంతరం ఆయనకు సాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గంగమ్మ గుడి చైర్మన్ శ్రీధర్,బిజెపి శరవణ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేను కలసిన పలమనేరు రూరల్ సీఐ

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు రూరల్ (పెద్దపంజాణి, బైరెడ్డిపల్లి) సీఐ బీ. పరశురాముడు పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డిని శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. గతంలో ఇక్కడ సీఐగా పని చేస్తోండిన మురళీ మోహన్ పలమనేరు అర్బన్ కు బదిలీపై రాగా బైరెడ్డిపల్లి మండల ఎస్ఐగా పని చేసిన ఈయన ప్రమోషన్ పై పలమనేరు రూరల్ సీఐగా బదిలిపై వచ్చారు. దీంతో విధుల్లో చేరిన అనంతరం ఎమ్మెల్యేను స్థానిక కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ కార్యక్రమంలో పలమనేరు ఏఎంసీ చైర్మన్ ఆలకుప్పం రాజన్న, బైరెడ్డిపల్లి మండల పార్టీ అధ్యక్షులు కిషోర్ గౌడ్, నాయకులు రఘు చంద్ర గుప్తా,గిరిధర్ గోపాల్ తదితరులున్నారు.



## ఉపాధ్యాయులకు అవార్డుల ప్రధానోత్సవంలో ఎమ్మెల్యే



**నగరి, మేజర్‌న్యూస్:** నగరి మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన గురుపూజోత్సవ వేడుకలు సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డుల ప్రధానోత్సవంలో నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ పాల్గొన్నారు.

## కత్తి శ్రీనివాసులు బహుజన్ సమాజ్ పార్టీలో చేరిక

**పలమనేరు, మేజర్‌న్యూస్:** మండలంలోని పందేరుపల్లి గ్రామానికి చెందిన దళిత మహాసభ జిల్లా అధ్యక్షులు కత్తిశ్రీనివాసులు, శనివారం ఎల్‌జిబి టవర్స్ నందు రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ జిల్లా అధ్యక్షులు సురేంద్రబాబు సమక్షంలో బహుజన సమాజ్‌పార్టీలో చేరారు. అతనికి పలమనేరు ఇన్చార్జిగా బాధ్యతలు అప్పగించినారు. ఈ కార్యక్రమంలో శివాడి గోవిందయ్య, సిద్దయ్య, జై అమరనారాయణ, జిల్లా ఇన్చార్జి లోకనాథం, జిల్లా కోశాధికారి గొడుగు చింత బాబు, మా జిల్లా మహిళా కన్వీనర్ లావణ్య, హాజరైనారు.



## సమాజ అభివృద్ధిలో ఉపాధ్యాయులు పాత్ర కీలకం

### సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన ఎమ్మెల్యే

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** అంకితభావంతో విధులు నిర్వహించే ఉపాధ్యాయులకు గుర్తింపు ఉంటుందని సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులే మార్గనిర్దేశకులని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ పేర్కొన్నారుసమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, ఉపాధ్యాయ పనివృత్తి కాదని, సమాజం రూపురేఖలు మార్చేశక్తియని ఆయన తెలియజేశారు. ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా నాయుడుపేట పట్టణంలోని మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో గురువులకు సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు. గురుభోజోత్సవం పురస్కరించుకుని నాయుడుపేట మండలంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి విద్యార్థులను ఉత్తీర్ణులను కావించిన





మండలంలోని ఆరుమంది ఉత్తమ ఉపాధ్యాయులను శనివారం సాయంత్రం సన్మానించి సత్కరించారు. నాయుడుపేట ఎంఈఓలు కె.మాధవి లక్ష్మీకళ్యాణి, బాణాల మునిరత్నం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మున్సిపల్ వైస్ చైర్మన్ 786 రఫీ, మాజీ ఏఎంసీ చైర్మన్ శిరసానం భేటీ, విజయ భాస్కర్‌రెడ్డి ముఖ్యఅతిథిదులుగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అమోఘమన్నారు. గురువులుసమాజానికి ఆదర్శమని ఉపాధ్యాయ వృత్తి కాదని, ఒక సామాజిక బాధ్యతని, అటువంటి ఉపాధ్యాయుల్ని సత్కరించుకోవడం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి, టీడీపీ నాయకులు పొట్లపూడి రాజేష్, తెలుగుదేశం పార్టీ నాయకురాలు బందిలి లక్ష్మి, టీడీపీ నాయకులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నానో జీవన ఎరువుల వాడకంపై అవగాహన

**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండల వ్యవసాయ అధికారి కాంచన , ఆధ్వర్యంలో మండల స్థాయి రైతుల శిక్షణా కార్యక్రమాన్ని శనివారం మండల కేంద్రములోని మంగళంపాడు గ్రామంలో నిర్వహించారు. ఆమె రైతులతో మాట్లాడుతూ నానో యూరియా. నానో డిఎపి బయోఫెర్టిలైజర్స్ . ఏవిధంగా ఎంత మోతాదులో వాడాలన్న దానిపై రైతులకు అవగాహన కల్పించారు. నానో డిఏపి. 8% నైట్రోజన్, 16% ఫాస్పరస్ కలిగి ఉంటుందని అదే విధంగా నానో డిఏపి యొక్క చిన్న కణాల కారణంగా పోషకాల వినియోగ సామర్థ్యం 90% కంటే ఎక్కువగా ఉంటుందని అన్నారు. అంతే కాకుండా విత్తన శుద్ధి ఆకులపై పిచికారి చేయడానికి ఉపయోగిస్తారని అన్నారు. 500 యం యల్ నానో డి ఎపిని నీటిలో కలిపి మొక్కల ఆకులపై పిచికారి చేస్తారని తెలిపారు. దీంతో వరువుల వాడకం తగ్గడమే కాకుండా రైతులకు పెట్టు బడులు తగ్గి దిగుబడి పెరుగు తుందని అన్నారు. అనంతరం పి.యమ్ ప్రాణం ప్లెక్సితో రైతులతో ర్యాలీ నిర్వహించారు.






## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**బుచ్చినాయుడు కండ్రిగ, మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ విద్యార్థి దశలో పిల్లలు తల్లిదండ్రుల కన్నా ఎక్కువ సమయం టీచర్లతోనే ఉంటారన్నారు. భావితరాల భవిష్యత్తు బాగుపడాలన్న ఆసక్తితో ఉపాద్యాయులు చేస్తున్న కృషి అమోఘం అని ఎమ్మెల్యే కొనియాడారు.అనంతరం దివంగత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి ఎమ్మెల్యే ఘనంగా నివాళి అర్పించారు. తదుపరి ఉత్తమ ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే శాలువా కప్పి, పూల మాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు కోనేటి సుమన్‌కుమార్, ఉపాద్యాయులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## జాతర విజయవంతానికి సలహాలు సూచనలు ఇవ్వండి

### శాంతి సమావేశంలో ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ

**వెంకటగిరి, మేజర్‌న్యూస్:** జాతరను విజయవంతం చేసేందుకు స్థానికులు సహకరించాలని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ కోరారు. పట్టణంలోని పింజల వీరయ్య కల్యాణమండపంలో శనివారం జాతర శాంతిసంఘ సమావేశం జరిగింది. కురుగొండ్ల మాట్లాడుతూ స్థానికుల సలహాలు, సూచనలు మేరకు ఎక్కడెక్కడి నుంచో వచ్చే భక్తులకు అమ్మవారి దర్శన భాగ్యం కల్పించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. మునుపెన్నడూ లేని విధంగా అమ్మవారి దర్శనానికి రాజా వీధి నుంచి కాకుండా తూర్పు వీధి మీదుగా మాత్రమే క్యూలైన్లు ఏర్పాటు చేస్తామన్నారు. క్యూలైన్లో భక్తులకు మజ్జిగ, మంచినీటి ప్యాకెట్లను పంపిణీకి చర్యలు తీసుకుంటామని తెలిపారు. సహాయం అందించాలనుకునే దాతల కోసం ప్రత్యేకంగా ఒక సెల్ ఏర్పాటు చేస్తామని కురుగొండ్ల తెలిపారు. అనంతరం తాండవ చంద్రారెడ్డి మాట్లాడుతూ సంప్రదాయాలకు అనుగుణంగా జారత ఏర్పాట్లు ఉండాలని సూచించారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అమ్మవారి దర్శనం జరిగేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశం అనంతరం పోలేరమ్మ దేవస్థానం హుండీ ఆదాయంతో పాటు జాతర రాబడికి సంబంధించిన నగదు జమ ఖర్చుల వివరాలను ఈఓ శ్రీనివాసులు రెడ్డి సమగ్రంగా చదివి వినిపించడంతో శాంతి సమావేశం ముగిసింది. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఈఓ శ్రీనివాసులు రెడ్డి, ఎఎంసి చైర్మన్ పునుగోటి విశ్వనాథం, తెలుగుదేశం పట్టణ అధ్యక్షుడు గంగాదర్, పోలేరమ్మ ఆలయ కమిటీ సభ్యులు మురళీకృష్ణ, మాజీ ఎఎంసి చైర్మన్ పులుకొల్లు రాజేశ్వరరావు, మాజీ పట్టణ అధ్యక్షుడు బీరం రాజేశ్వరరావు, అధికారులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



# శాస్త్రోక్తంగా శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో పవిత్ర సమర్పణ



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయంలో జరుగుతున్న పవిత్రోత్సవాల్లో భాగంగా రెండోరోజు శనివారం శాస్త్రోక్తంగా పవిత్ర సమర్పణ నిర్వహించారు. ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి సహస్రనామార్చన, నిత్యార్చన చేపట్టారు. ఆ తరువాత ఉదయం 11.30 గంటల నుండి పవిత్ర సమర్పణ నిర్వహించారు. ఇందులో అమ్మవారి



మూలమూర్తికి, ఉత్సవర్లకు, ఉపఆలయాలకు, పరివార దేవతలకు, విమానప్రాకారానికి, ధ్వజస్తంభానికి పవిత్రాలు సమర్పించారు. సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటల వరకు యాగశాలలో ఆరాధన, హెూమాలు, నివేదన, తీర్థ ప్రసాద గోష్టి తదితర వైదిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. నేడు ఉదయం సుప్రభాతం అనంతరం సహస్రనామార్చన, నిత్యార్చన శుద్ధి చేపడుతారు. అనంతరం యాగశాలకు ఉత్సవమూర్తులు వేంచేపు చేస్తారు. యాగశాలలో హెూమాలు, మహాపూర్ణాహుతి, శాంతిహెూమం, పవిత్ర విసర్జనము, నివేదన,





కుంభప్రోక్షణ, తీర్థప్రసాద వినియోగం చేపడుతారు. ఉదయం 10 గం.ల నుండి 11.30గం.ల వరకు శ్రీకృష్ణస్వామి ముఖమండపంలో స్నపన తిరుమంజనం, చక్రస్నానం చేపడుతారు. అటు తర్వాత పలు వైదిక కార్యక్రమాల తర్వాత ఆదివారం చంద్రగ్రహణంలో భాగంగా మధ్యాహ్నం 2.15 గం.లకు ఆలయాన్ని మూసివేస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఏఈవో దేవరాజులు, ఆలయ అర్చకులు, సూపరింటెండెంట్ రమేశ్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్‌లు పాల్గొన్నారు.





# ఉత్తమ ఉపాధ్యాయుడికి ఘన సన్మానం

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** రొంపిచెర్ల మండలంలోని, ఆర్ బెస్తపల్లిలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు చాంద్ బాషాను గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. పాఠశాల



మూత పడే సమయానికి పాఠశాల ఉపాధ్యాయుడుగా వచ్చి విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి పాఠశాలను నిలిపారని అన్నారు. విద్యార్థులను పాఠశాలలో చేర్చుకొని విద్యాబోధన చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం ప్రకటించక పోయిన మా పాఠశాల ఉపాధ్యాయుడే ఉత్తమ ఉపాధ్యాయుడు అని అన్నారు. ఉపాధ్యాయుడు చాంద్ బాషా సేవలను గ్రామస్థులము అయిన మేము గుర్తించామని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు, ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ, బర్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు కూడా ఉపాధ్యాయుడు చాంద్ బాషాను సన్మానించారు. పూలమాలలు వేసి, శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాసులు, విద్యావేత్త డాక్టర్ రఘునాథ్, బర్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, అర్చకులు మునిరాజ శర్మ, శ్రీనివాస స్టూడియో అధినేత వెంకటేష్, దాత కిషోర్ కుమార్, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పలమనేరులో మరో గ్రంథాలయ ఉద్యమం

**పలమనేరు మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 7వ తేదీ ఆదివారం ఉదయం 9.30 గంటలకు పలమనేరు గ్రంథాలయం నుండి పుస్తకంతో నడక కార్యక్రమం పుస్తక ప్రేమికులకు మనవి. చిత్తూరు జిల్లా పలమనేరులో అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవాన్ని (సెప్టెంబర్ 8వ తేదీ) పురస్కరించుకుని సెప్టెంబర్ 7 వ తేదీ ఆదివారం ఉదయం పుస్తక పఠనంపై విస్తృత ప్రచారం కలిగించడానికి గాను పుస్తకంతో నడక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. ప్రజలకు పుస్తక పఠనం ప్రాముఖ్యతను ప్రయోజనాలను గురించి అవగాహన కలుగచేసేందుకు పుస్తకంతో నడక కార్యక్రమంలో పాల్గొనేవారు. వారికి నచ్చిన వారి ఇంట్లో ఉన్న పుస్తకాలను తీసుకొని పుస్తకంతో నడక కార్యక్రమంలో ఆదివారం ఉదయం తొమ్మిదిన్నర గంటలకు పలమనేరు గ్రంథాలయం వద్ద హాజరు కావాలి. సమాజాన్ని మార్చేది మనుషుల్ని మంచిగా మలచేది. ప్రశాంతతని ఉత్తేజాన్ని ఎరుకని కలిగించేది పుస్తకమే కాబట్టి పుస్తకాన్ని ఊరేగిద్దాం. అందరం గ్రంథాలయం వద్ద ఆదివారం ఉదయం 9.30 గంటలకు హాజరై ప్రదర్శన కార్డులు చూపిస్తూ పుస్తకాలు ప్రదర్శిస్తూ, నినాదాలు చేసుకుంటూ పట్టణంలో ఒక ఊరేగింపు చేద్దాం అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా సాదరంగా ఆహ్వానిస్తున్నాము. గ్రంథాలయ




అధికారి, పలమనేరు ప్రభుత్వ శాఖ గ్రంథాలయం పలమనేరు, చిత్తూరు జిల్లా.పలమనేరు రచయితల సంఘం పలమనేరు.తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి,జన విజ్ఞాన వేదిక, లయన్స్ సేవా సంస్థ పలమనేరు పరిరక్షణ సమితి హెల్పింగ్ హాండ్స్ పలమనేరు, ఏపీ ఎన్‌జిఓ అసోసియేషన్ అభ్యుదయ సేవాసమితి గ్రామ సేవా సమితి, శివాడి, పెన్షనర్స్ అసోసియేషన్ శ్రీపురం నాగమణి సీతారామయ్య చారిటబుల్ ట్రస్ట్, యం.ఎస్.ఆర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్, మహతి ఫౌండేషన్, బైరెడ్డిపల్లి జాయినింగ్ ది డాట్స్, పలమనేరు ప్రకృతి వారందరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు.